Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్కూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను

• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్సీ ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 339 | హైదరాబాద్ | సోమవారం 26 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR

చేతులెత్తేసిన రేవంత్!



'సైబర్ ఉగ్రవాదుల' నుంచి 'బ్యాంకింగ్'ను రక్షించుకోవాలి

- ఆధునిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అవసరం
- ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ
- భువనేశ్వర్‌లో ఆర్బీఐ డేటా సెంటర్, సైబర్ సెక్యూరిటీ శిక్షణ సంస్థ ప్రారంభం

భువనేశ్వర్, అక్టోబరు 25 (ప్రజాతీర్పు)

ప్రపంచంలో యుద్ధాలు ఇకపై కేవలం సాంప్రదాయ పద్ధతుల్లోనే కాకుండా, ఆర్థిక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని కూడా జరుగుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అందుకే మన దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థను 'సైబర్ ఉగ్రవాదుల'నుండి రక్షించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు. ఆదివారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన రూ.169 కోట్ల విలువైన డేటా సెంటర్, సైబర్ సెక్యూరిటీ శిక్షణ సంస్థను మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా

-2వ పేజీలో



మంటలు రేపిన ఖర్గే వ్యాఖ్యలు

- ఎస్ఐఆర్‌లో అక్రమాలకు పాల్పడిన వారిని జైలుకు పంపిస్తాం
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే హెచ్చరిక
- మోదీ ఎక్కడికీ వెళ్లరంటూ సభలో అరిచిన ఓ వ్యక్తి
- మోదీ తండ్రి కూడా వెళ్తాడంటూ ఖర్గే ఆగ్రహం
- ఖండించిన బీజేపీ నేతలు, ఖర్గే క్షమాపణ చెప్పాలని డిమాండ్

పట్నా, అక్టోబరు 25 (ప్రజాతీర్పు)

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహనం కోల్పోయారు. ఒక్కసారిగా ఆవేశానికి లోనయ్యారు. ప్రధాని మోదీ పట్ల చేసిన వ్యాఖ్యలు

-2వ పేజీలో



రేపట్నుంచి మూడ్రోజులు వర్షాలు

- ఈనెల 28న భారీ నుంచి అతిభారీ వర్షాలకు చాన్స్
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్, అక్టోబరు 25 (ప్రజాతీర్పు)

తూర్పు-మధ్య, ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం నేటికి (సోమవారం) తుపానుగా

-2వ పేజీలో

తెలంగాణలో ఎల్‌నినో ఎఫెక్ట్.. తద్వార వచ్చిపడిన కరువుపై సీఎం రేవంత్‌రెడ్డి చేతులెత్తేశారు. కరువుపై ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే మాటలు మాట్లాడి, తానేం చేయలేనంటూ డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. రానున్న రోజుల్లో తీవ్రమైన నీటి, విద్యుత్ సంక్షోభం తలెత్తనుందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్న ఆయన ప్రభుత్వపరంగా చేయాల్సిన, చేపట్టాల్సిన ముందుజాగ్రత్తలను వదిలేసి ప్రజలను భయం గుప్పిట్లో వదిలేశారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

- ఎల్‌నినో.. కరువుపై ప్రభుత్వ కార్యాచరణ కరువు
- ప్రజలపై బాధ్యత మోపి.. తప్పుకునే యత్నం
- అప్పటి సీఎం కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్న ప్రజ
- కరోనాను ఎదుర్కొన్న తీరుపై సోషల్‌మీడియాలో వైరల్

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఎల్ నినో ప్రభావం వల్ల జలాశయాలు ఖాళీగానే ఉన్నాయని, భూగర్భ జలాలు దారుణంగా పడిపోతాయని సీఎం వరుస సమీక్షల్లో చెబుతున్నారు. ప్రజలు నీటిని, విద్యుత్‌ను విచక్షణతో పొదుపుగా వాడుకోవాలని చెప్పి, తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే, ఇంతటి విపత్తును ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కనీస కార్యచరణ కూడా లేకుండా బాధ్యత ఇక ప్రజలదే.. కేంద్రం సహాయం చేయాల్సిందే అంటూ సీఎం హోదాలో మాట్లాడటం సరైంది కాదని అంటున్నారు.

ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్న సీఎం





సమర్థించుకుంటున్న కాంగ్రెస్

తీవ్రమైన కరువు పరిస్థితులు ఎదుర్కొవాల్సి ఉంటుందని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి జనాన్ని మరింత భయపెడుతున్నారు. పొదుపు మంత్రం పాటించాలని చెబుతున్నా రు తప్పితే, కరువు ఎలా జయించవచ్చో రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళిక లేదన్న విషయం స్పష్టమవుతున్నా.. కాంగ్రెస్ మాత్రం సీఎంను సమర్థిస్తోంది. క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరా, వ్యవసాయానికి సాగునీరు, వేసవి విద్యుత్ డిమాండ్‌ను సమతుల్యం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కసరత్తు చేస్తోందని కాంగ్రెస్ వర్గాలు సమర్థించుకుంటున్నాయి. ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు తగ్గిపోతున్నందున కృష్ణా, గోదావరి బేసిన్ల పరిధిలో ఉన్న రిజర్వాయర్ల నుంచి సాగునీటి విడుదలకు ప్రాధాన్యతలు ఖరారు చేయడం, హైదరాబాద్ వంటి మహానగరాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ఇప్పటి నుంచే ట్యాంకర్ల నిర్వహణ, బోర్ల పునరుద్ధరణ వంటి కనీస పనులు కూడా సీఎం కార్యాచరణలో లేవని తెలుస్తోంది. విద్యుత్ కొరత రాకుండా ఉండేందుకు రైతులకు, గృహ వినియోగదారులకు అంతరాయం కలగకుండా గ్రిడ్ నిర్వహణ చేయాలంటూనే.. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల సమీకరణకు నిధుల కొరత ఉందని, అందుకే కేంద్రం రూ. 10 వేల కోట్లు ఇవ్వాలని కోరడం మినహా ఆయనేం చేయలేకపోతున్నారని చెబుతున్నారు.

ధైర్యం చెప్పాల్సింది పోయి..

రేవంత్ రెడ్డి వైఖరిపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగింది. ఒక బాధ్యతాయుతమైన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు కొండంత ధైర్యం చెప్పి సంక్షోభాల నుంచి గట్టెక్కించాల్సింది పోయి.. రోజూ మీడియా ముందుకొచ్చి ప్రజలను, రైతులను ఎల్ నినో పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ సహా గులాబీ నేతలు మండిపడుతున్నారు. పాలన చేతకాక, ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక.. రాబోయే రోజుల్లో తాము ఇవ్వలేకపోయే నిరంతర విద్యుత్, సాగునీటి కొరత నెపాన్ని ప్రకృతిపైకి, ఎల్ నినో ఖాతాలోకి నెట్టేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ముందస్తు సాకుల స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటోందని బీఆర్ఎస్ అంటోంది.

కేసీఆర్ అయితే..

ఎల్‌నినో ఎఫెక్ట్, కరువు పరిస్థితుల నేపథ్యంలో జనం కేసీఆర్ జపం చేస్తున్నారు. ఈ మేరకు సీఎంగా కేసీఆర్ ఉన్న సమయంలో.. ముఖ్యంగా ప్రపంచాన్ని వణికించిన కరోనా సమయంలో ఆయన వ్యవహరించిన తీరు. ప్రజలకు ధైర్యం చెప్పిన ఆయన మాటలను సోషల్‌మీడియాలో వైరల్ చేస్తున్నారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి కరువుపై చేతులెత్తేసిన వైనాన్ని, ప్రజలను భయపెడుతున్న విధానాన్ని చూపుతూనే కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో అప్పటి సీఎం కేసీఆర్ చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్‌మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. సోషల్ మీడియా వేదికగా కేసీఆర్ పదేళ్ల పాలనతో రేవంత్ ఏడాదిన్నర పాలనను పోలుస్తూ పెద్ద ఎత్తున వైరల్ చేస్తున్నారు. గతంలో ఎంతటి వర్షాభావ పరిస్థితులు ఎదురైనా కాళేశ్వరం, మిషన్ భగీరథ ద్వారా గ్రామ గ్రామాన తాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని బీఆర్ఎస్ శ్రేణులు వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. అయితే, ప్రకృతి వైపరీత్యాల ముప్పును సాకుగా చూపి విద్యుత్ కోతలు, తాగునీటి సరఫరాలో అంతరాయాలను సాధారణీకరించే ప్రయత్నం జరిగితే మాత్రం అది కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర ప్రజావ్యతిరేకతను మూటగట్టే ప్రమాదం ఉంది. ప్రజలను భయాందోళనలకు గురిచేయడం మాని, సంక్షోభ నివారణకు ఎలాంటి క్షేత్రస్థాయి ఇంజనీరింగ్, ఆర్థిక చర్యలు చేపట్టారన్నది ప్రభుత్వం చేతల్లో నిరూపించుకోకపోతే.. ఎల్ నినో రగడ రేవంత్ సర్కారు మెడకు రాజకీయ గుదిబండగా మారడం ఖాయమన్నఅభిప్రాయం వినిపిస్తోంది.

కేంద్ర సాయంపై స్పష్టత 'కరువు'

- తీవ్ర కరువు మండలాలకే ప్రాధాన్యం.. మధ్యస్థ కరువుపై నిధుల సందిగ్ధం
- కరువు కోరల్లో 358 మండలాలు.. కేంద్ర సాయం చిక్కులమయం.. వర్షపాత ప్రమాణాలు చేరని మండలాల ప్రతిపాదనపై ఉత్కంఠ
- ఈ నెల 31లోగా కేంద్రానికి నివేదిక

హైదరాబాద్, అక్టోబరు 25 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలో కరువు పరిస్థితులు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పత్తి దిగుబడులు పడిపోతుండగా, చివరి తడికి నీరు అందక వరి పొలాలు ఎండిపోతున్నాయి. మరోవైపు కరువు బాధిత రైతులకు అందే ఆర్థిక సాయంపై అనిశ్చితి నెలకొంది. రాష్ట్రంలో 358 మండలాలను ప్రాథమికంగా కరువు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ప్రభుత్వం వీటికి సంబంధించి సమగ్ర నివేదికను ఈనెల 31లోగా కేంద్రానికి పంపేందుకు సిద్ధమువుతోంది. అయితే, కేంద్ర మార్గదర్శకాలు, కరువు తీవ్రత నిర్ధారణ, పంట నష్టం వివరాల ఆధారంగా ఎంతమేరకు ఆర్థిక సాయం అందుతుందన్నది కీలకంగా మారింది. ఇటీవల కరువు పరిస్థితులపై జరిగిన సమీక్షలో 358 మండలాలను ప్రాథమికంగా గుర్తించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 18 జిల్లాలు లోటు వర్షపాతం నమోదుకాగా, మరోవైపు 324 మండలాల్లో భూగర్భ

-2వ పేజీలో





రాహుల్‌గాంధీకి ఏటీఎంగా తెలంగాణ

- రేవంత్‌రెడ్డి పాలనలో వరుస స్కామ్‌లు
- ప్రశ్నిస్తే తిట్లు, అక్రమ కేసులతో బెదిరింపులు
- తెలంగాణలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనే దమ్ము బీజేపీకి లేదు

హైదరాబాద్, అక్టోబరు 25 (ప్రజాతీర్పు)

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య విభజనలు సృష్టిస్తుంటే, తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు ప్రజలను దోచుకుంటోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్

-2వ పేజీలో

కొరియా కంపెనీలకు ఆహ్వానం

- ఆ దేశ సంస్థలతో భాగస్వామ్యానికి సిద్ధం
- సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు, సాంకేతిక పరిజ్ఞానం బదిలీకి ప్రాధాన్యం
- ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఔషధ రంగాల్లో పెట్టుబడులకు కూడా..
- కొరియా సాంస్కృతిక దినోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, అక్టోబరు 25 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలో కొరియా సంస్థల పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఉద్యోగాల కల్పన, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, యువత నైపుణ్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, మ్యాప్‌లు చూడండి ఆధునిక తయారీ, లైఫ్ సైన్సెస్, పునరుత్పాదక ఇంధనం, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో కొరియా సంస్థలతో భాగస్వామ్యాన్ని మరింత విస్తరిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఆదివారం నిర్వహించిన 'కె హార్మనీ ఫెస్టా' కొరియా కల్చర్ డే కార్యక్రమంలో

-2వ పేజీలో

రాహుల్‌గాందీకి ఏటీఎంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచి?చన హామీలను విస్మరించారని, రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, కుంభకోణాలపై స్పందించకుండా మౌనం వహిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ రాహుల్ గాంధీకి ఏటీఎంగా మారిందని, రేవంత్ ఆయనకు ఏటీఎం కార్డులా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన మైనారిటీ సీనియర్ నాయకుడు జిబ్రాన్ షరీఫ్ ఆదివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

వెయ్యి రోజులైనా అమలుకాలేదు...

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని, 13 డిక్లరేషన్లను నెరవేరుస్తామని, మొత్తం 420 హామీలను అమలు చేస్తామని రాహుల్ గాంధీ ప్రజలకు మాట ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే వెయ్యి రోజులు గడుస్తున్నా ఆ హామీల అమలు కాలేదన్నారు. తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. మైనారిటీ సంక్షేమానికి రూ.4,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు అశోక్‌నగర్‌లో టీ స్టాల్ వద్ద కూర్చొని నిరుద్యోగ యువతకు హామీలు ఇచి?చన రాహుల్ ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

వరుసగా స్కామ్‌లు

రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఒక్కొక్కటిగా వివాదాలు, అవినీతి ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయని కేటీఆర్ అన్నారు. రూ.200 కోట్ల విలువ ఉంటుందని చెబుతున్న ఐదెకరాల భూమిని కేవలం రూ.7 కోట్లకే తన తమ్ముడికి బహుమతిగా ఇచ్చారని ఆరోపించారు. సీఎం చిన్న తమ్ముడి విద్యార్హతలు, ఏరోస్పేస్ రంగంలో ఆయన వ్యాపార కార్యకలాపాలపై కూడా ప్రశ్నలు లేవనెత్తారు. అమెరికాలో నివసిస్తున్న మరో తమ్ముడికి సంబంధించినదిగా పేర్కొంటున్న రూ.1,000 కోట్ల డీల్‌పై సమగ్ర వివరాలు వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సమస్యలను ప్రస్తావిస్తే అక్రమ కేసుల బెదిరింపులతోపాటు తిట్లతో రేవంత్ రెడ్డి బదులిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ పాలనలోనూ ఇలాంటి ధోరణులే కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై ఈడీ, సీబీఐ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం, అరెస్టులతో భయపెట్టడం ప్రజాస్వామ్యానికి మంచిదికాదని కేటీఆర్ చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనే దమ్ము బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భార్గవ్ దేశ్‌పాండే కేటీఆర్ నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరికల కార్యక్రమాల్లో మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'సైబర్ ఉగ్రవాదుల' నుంచి
'బ్యాంకింగ్'ను రక్షించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన సభలో ప్రసంగించారు. ఈ డేటా సెంటర్, శిక్షణ సంస్థ ఒడిశా ప్రజలకే కాకుండా దేశానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. సైబర్ ముప్పుల స్వభావం నానాటికీ మారుతోందని, పాత వ్యవస్థలు, పాత శిక్షణ పద్ధతులు, పాత పరికరాలతో దేశం ఇటువంటి కొత్త సవాళ్లను ఎదుర్కోలేదని తేల్చిచెప్పారు. ఇందుకోసం ఆధునిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అవసరమని ఉద్ఘాటించారు. అందుకే డేటా సెంటర్, సైబర్ సెక్యూరిటీ శిక్షణా సంస్థను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఇవి మన కొత్త ప్రాధాన్యతను ప్రతిబింబిస్తున్నాయని తెలియజేశారు. 'వికసిత్ భారత్'కు తూర్పు భారతదేశం శక్తివంతమైన వృద్ధి చోదకంగా ఆవిర్భవిస్తోందని ప్రశంసించారు.

సామాన్యులకు సైతం బ్యాంకింగ్ సేవలు

భారతదేశ డిజిటల్ ఆర్థిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో, సాంకేతిక స్వయం సమృద్ధిని పెంపొందించడంలో డేటా సెంటర్, సైబర్ సెక్యూరిటీ శిక్షణ సంస్థల ప్రాముఖ్యతను ప్రధానమంత్రి వివరించారు. ఆర్థికాభివృద్ధి ఫలాలను ప్రతి ప్రాంతానికి, ప్రతి పౌరుడికి చేరవేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మారుతున్న దృక్పథానికి ఈ డేటా సెంటర్ ఒక నిదర్శనమని ఆయన ఉద్ఘాటించారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై మోదీ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలనలో సామాన్య ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందకుండా చేశారని ఆరోపించారు. పేదల పేరుతో బ్యాంకులను జాతీయం చేశారని, అయితే 2014 నాటికి దేశ జనాభాలో సగానికి పైగా ప్రజలు బ్యాంకింగ్ వ్యవస్థకు దూరంగా ఉన్నారని చెప్పారు. 2014 తర్వాత ఈ పరిస్థితి మారిందని వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చాక బ్యాంకింగ్ సేవలను సామాన్య ప్రజలకు సైతం అందుబాటులోకి తీసుకొచ్చామని స్పష్టంచేశారు. గతంలో ధనవంతులకే పరిమితమైన క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు నేడు అందరికీ అందుతున్నాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా, ఒడిశా గవర్నర్ బ్రజ్‌మోహన్ రామ్, ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటంలోనూ, నిరంతర ఆర్థిక వృద్ధికి తోడ్పడటంలోనూ పటిష్టమైన మౌలిక సదుపాయాల వ్యూహాత్మక ప్రాముఖ్యతను ప్రస్తావించారు. కొత్త డేటా సెంటర్‌లో ఆర్‌బీఐ కీలకమైన వ్యవస్థలైన ఆర్‌టీజీఎస్, ఎన్ఈఎఫ్‌టీ వంటివి ఉంటాయని చెప్పారు. ఈ శిక్షణా సంస్థ సైబర్ సెక్యూరిటీ, ఏఐ, ఇతర సాంకేతికతలలో మానవ వనరుల నైపుణ్యాన్ని పెంపొందిస్తుందని స్పష్టంచేశారు.

మంటలు రేపిన ఖర్గే వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర వివాదానికి దారి తీశాయి. బీజేపీ నాయకులు ఖర్గేపై విరుచుకుపడ్డారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం బిహార్ రాజధాని పట్నాలో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ శ్రీకృష్ణ సింగ్ జయంతి కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)లో అక్రమాలకు పాల్పడిన వారిని కచ్చితంగా జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఇంతలో సభలో ఓ వ్యక్తి గట్టిగా అరిచాడు.'మోదీ ఎక్కడికీ వెళ్లరు'అంటూ వ్యాఖ్యానించాడు. దాంతో ఖర్గే అతడిపై మండిపడ్డారు. మోదీ కా బాప్ భీ జాయేగా(మోదీ తండ్రి కూడా వెళ్తాడు) అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధాని మోదీపై నిప్పులు చెరిగారు. నల్లధనాన్ని తిరిగి తీసుకొస్తానని మాట ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. రాష?్ట్రయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) సిద్ధాంతాన్ని ఖర్గే తప్పుపట్టారు.

సంఘ్ సిద్ధాంతం కొనసాగుతున్నంత కాలం ఈ దేశంలో శాంతి ఉండదని తేల్చిచెప్పారు. తన ప్రసంగం సందర్భంగా, మతపరమైన ఉద్రిక్తతలకు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమే కారణమని ఖర్గే వాదించారు. ఆర్ఎస్ఎస్ ప్రభావం దేశంలో కొనసాగుతున్నంత కాలం శాంతి లభించడం అసాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీలు రాజ్యాంగ వ్యతిరేక దృక్పథాలను కలిగి ఉన్నాయని విమర్శించారు. ముఖ్యంగా అస్పృశ్యత విషయంలో వాటి వైఖరి రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని ఆరోపించారు. ఇప్పటికి కూడా ఆర్ఎస్ఎస్--బీజేపీల్లో అస్పృశ్యతను సమర్థించేవారు చాలామంది ఉన్నారని ఆక్షేపించారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలను 'రెండో స్వాతంత్ర్య పోరాటం'గా ఖర్గే అభివరి?ణంచారు. ఈ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, గత రెండేళ్లలో జరిగిన అన్ని అసెంబ్లీ ఎన్నికలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలు ఉపయోగించాలని అన్నారు. పశ్చిమ బెంగాల్, హరియాణా, బిహార్, మహారాష్ట్రలలో 'ఓట్ల చోరీ'ద్వారా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలను తొలగించాలని స్పష్టంచేశారు. ప్రజలు వీధుల్లోకి వచ్చి తమ హక్కుల కోసం పోరాడాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

ఖర్గే క్షమాపణ చెప్పాల్సిందే: బీజేపీ

మోదీ పట్ల ఖర్గే చేసిన వ్యాఖ్యలను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, చిరాగ్ పాశ్వాన్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, బిహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర తదితరులు స్పందించారు. నరేంద్ర మోదీ తండ్రికి వ్యతిరేకంగా ఖర్గే చేసిన వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రధాని కుటుంబం పట్ల కాంగ్రెస్‌కు దురభిప్రాయం ఉందని చెప్పడానికి ఇదే నిదర్శనమని విమర్శించారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమా? లేక కాంగ్రెస్ అభిప్రాయాలా? అనేది చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పెద్దలు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఖర్గే మాటలను 'నేరం'గా అభివరి?ణంచారు. ప్రధాని తండ్రిపై ఉపయోగించిన అవమానకరమైన భాషకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. మర్యాదకు సంబంధించిన అన్ని హద్దులను ఖర్గే దాటేశారని అమిత్ షా దుయ్యబట్టారు. గత 12 ఏళ్లుగా వరుసగా ఎన్నికల్లో ఓటమి పాలవ్వడంతో కాంగ్రెస్ నేతల్లో నిరాశ నెలకొందని, అందుకే ఇష్టానుసారంగా నోరుపారేసుకుంటున్నారని ఆరోపించారు. మోదీతోపాటు ఆయన కుటుంబంపై పదేపదే అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తున్నారని తప్పుపట్టారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీతోపాటు జేడీ(యూ), లోక్ జనశక్తి పార?ట(రామ్ విలాస్), హిందుస్థానీ అవామ్ మోర్చాలకు చెందిన సీనియర్ నాయకులు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు 'గూండాలు, దుండగులు ఉపయోగించే తరహా'భాషను వాడుతున్నారని విమర్శించారు.

దళితుడని అవమానిస్తున్నారు: కాంగ్రెస్

ఖర్గేను కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా సమర్థించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు కాంగ్రెస్ అధ్యక్షుడిని పదేపదే అవమానిస్తున్నాయని ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లో ఖర్గే పాల్గొన్న కాంగ్రెస్ ర్యాలీ అనంతరం వేదికపై నిర్వహించిన బీజేపీ శుద్ధి కార్యక్రమాన్ని ప్రస్తావించారు. ఖర్గే దళితుడు కాబట్టే వేదికను శుద్ధి చేశారని ఆక్షేపించారు. మోదీ, అమిత్ షాల ఆదేశాల మేరకే ఖర్గేను అవమానిస్తున్నారని పేర్కొన్నారు. భూపేష్ బఘేల్ సైతం ఖర్గేకు అండగా నిలిచారు. పట్నాలో జరిగిన కార్యక్రమంలోని సందర్భాన్ని బట్టి ఖర్గే చేసి న వ్యాఖ్యలను చూడాలని చెప్పారు. ప్రధాని రాజకీయ ప్రత్యర్థులపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినప్పుడు పట్టించుకోని బీజేపీ ఇప్పుడు ఖర్గే వాడిన భాషపై ఎందుకు అభ్యంతరం అని ప్రశ్నించారు.

నేడు దేశవ్యాప్తంగా బీజేపీ నిరసనలు

ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేసిన 'అసభ్యకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం దేశవ్యాప్త ఆందోళనలకు బీజేపీ పిలుపునిచ్చింది. అన్ని రాష్ట్రాల్లో భారీగా నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నట్లు ప్రకటించింది.

రేపట్నుంచి మూడ్రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

మారుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది క్రమంగా బలపడి ఈనెల 27న తీవ్ర తుపాను, 28వ తేదీ నాటికి అతి తీవ్ర తుపానుగా మారుతుందని హెచ్చరించింది. దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా ఉన్నప్పటికీ తుపాను దిశను బట్టి తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈనెల 27-29వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. మంగళవారం తర్వాత వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30--40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు నమోదు కావొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 28న ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ మేరకు ఆ మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈనెల 27--29 తేదీల మధ్య మేఘావృత వాతావరణంతోపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. 29న కూడా రాష్ట్రంలోని పలుచోట్ల వర్షాలు కొనసాగవచ్చు. ఈనెల 30 నుంచి వర్షాల తీవ్రత తగ్గుతుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తుఫాను దిశ, వేగంలో మార్పులను బట్టి జిల్లాల వారీగా వర్షాల అంచనాలు మారవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న నాలుగు రోజులు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

కేంద్ర సాయంపై స్పష్టత 'కరువు'

(మొదటి పేజీ తరువాయి)

జలమట్టాలు ఆందోళనకర స్థాయికి పడిపోయాయి.

తీవ్రత నిర్ధారణే కీలకం

కేంద్రానికి సమర్పించే నివేదికలో కరువు తీవ్రతను నిర్ధారించేందుకు వర్షపాతం, సాగు విస్తీర్ణం, పంటల పరిస్థితి, నేలలో తేమ, భూగర్భ జలాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రం ప్రాథమికంగా గుర్తించిన మండలాలన్నింటికీ ఒకే స్థాయిలో ఆర్థిక సాయం అందుతుందని చెప్పలేని పరిస్థితి ఉంది. తీవ్ర కరువు నిర్ధారణతోపాటు కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా వివరాలు సమర్పించడం కీలకం. కేంద్రం నుంచి జాతీయ విపత్తు స్పందన నిధి (ఎన్‌డీఆర్ఎఫ్) కింద అదనపు సాయం కోరేందుకు రాష్ట్రం నిర్దేశిత విధానాన్ని అనుసరించాలి. సాధారణంగా తీవ్ర కరువు పరిస్థితుల్లో ఈ నిధి నుంచి సాయం కోరుతారు. అయితే, రాష్ట్ర విపత్తు స్పందన నిధి (ఎస్‌డీఆర్ఎఫ్) సరిపోని పరిస్థితుల్లో మధ్యస్థ కరువుకూ కేంద్ర సాయం కోరే అవకాశం ఉంది. అందువల్ల మధ్యస్థ కరువు మండలాలకు కేంద్ర సాయం అందదని ముందుగానే నిర్ధారించలేం. రాష్ట్రం సమర్పించే నివేదిక, అందులోని ఆధారాలు, కేంద్ర పరిశీలనపై సాయం ఆధారపడి ఉంటుంది.

వర్షపాతమే అడ్డంకిగా మారుతుందా?

కరువు అంచనాల్లో వర్షపాతంతోపాటు పంట నష్టం, సాగు విస్తీర్ణం, నేలలో తేమ వంటి ఇతర ప్రమాణాలకూ ప్రాధాన్యం ఉంది. వర్షపాత ప్రమాణాలను చేరుకోని మండలాల్లోనూ పంటలకు నష్టం జరిగి ఉండొచ్చు. అలాంటి ప్రాంతాలను అదనంగా ప్రతిపాదిస్తే, వాటికి సంబంధించిన క్షేత్రుస్థాయి పరిశీలన, పంట నష్టం గణాంకాలు, ఇతర ఆధారాలను నివేదికలో స్పష్టంగా పొందుపరచాల్సి ఉంటుంది. రాష్ట్రం అదునంగా ప్రతిపాదించినట్లు చెబుతున్న 43 మండలాలకు సంబంధించి వర్షపాత ప్రమాణాలు, పంట నష్టం వివరాలు, జిల్లా వారీ సంఖ్యలపై అధికారిక నివేదిక అందుబాటులోకి రావాల్సి ఉంది. ఈ మండలాలను కేంద్రం ఆమోదిస్తుందా? లేదా? అన్నది ప్రస్తుతానికి స్పష్టత లేని అంశం. కేంద్రం ఆమోదించని పక్షంలో అక్కడి రైతులకు ఉపశమనం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది కీలకం.



ఆకట్టుకున్న ఎయిర్‌షో

తిలకించిన ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్, ఆనందీ బెన్, సీఎం యోగి ఆదిత్యనాథ్

వారణాసి: సొంత నియోజకవర్గం వారణాసిలో భారత వైమానిక దళం(ఐఏఎఫ్) ఆదివారం నిర్వహించిన భారీ ఎయిర్ షోను ప్రధాని మోదీ స్వయంగా హాజరై తిలకించారు. 'వింగ్స్ ఆఫ్ గాంజెస్'పేరుతో నమోఘాట్ వద్ద జరిగిన ఈ షోలో కీలకమైన ఐఏఎఫ్ బృందాలు గంగా నదిపై ఆకాశంలో ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలను ప్రదర్శించాయి. ఐఏఎఫ్ 94వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు కొనసాగిన విన్యాసాలకు ఆఖరు రోజైన ఆదివారం ప్రధాని మోదీతోపాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. తెల్లని ఎయిర్ ఫోర్స్ క్యాప్, నల్ల కళ్లద్దాలు ధరించి ప్రధాని మోదీ దాదాపు గంటపాటు కొనసాగిన విన్యాసాలను తిలకించారు. ఈ విన్యాసాల్లో సుఖోయ్--ఎంకేఐ, దేశీయంగా రూపుదిద్దుకున్న తేజస్, ఎల్‌సీహెచ్ ప్రచండ్ యుద్ధ విమానాలతోపాటు, హెలికాప్టర్లు పాల్గొన్నాయని ఓ అధికారి తెలిపారు. కాశీ ఫార్మేషన్‌లో భాగంగా మూడు కిరణ్ విమానాలు వీ ఆకారంలో ఏర్పడి ఆకాశంలో మువ్వన్నెలను సాక్షాత్కరింపజేయగా, జనం కేరింతలు కొట్టారు. అదేవిధంగా, ఎంఐ--17 హెలికాప్టర్లు జాతీయ జెండాను ఆకాశంలో ఎగురవేసి ఓంకార్ ఫార్మేషన్‌తో కనువిందు చేశాయి. విన్యాసాల్లో రఫేల్, సుఖోయ్, మిరాజ్ 2000, తేజస్, మిగ్--29, జాగ్వార్‌లతోపాటు రవాణా విమానం, పలు హెలికాప్టర్లు పాలుపంచుకున్నాయని, వైమానిక దళం కార్యాచరణ సన్నద్ధతను చాటాయని అధికారులు వివరించారు. సూర్యకిరణ్ ఏరోబాటిక్ బృందం, సారంగ్ హెలికాప్టర్ ఆకాశంలో ప్రదర్శించిన విన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా కొందరు త్రివర్ణ పతాకాలను చేబూని భారత్ మాతా కీ జై, వందే మాతరమ్ అంటూ చేసిన నినాదాలతో గంగా ఘాట్లు ప్రతిధ్వనించాయి. ఎయిర్ షోను తిలకించేందుకు వచ్చిన వారి కోసం పలు ప్రాంతాల్లో టెంట్లు ఏర్పాటు చేశారు. మోదీని ఆహ్వానించేందుకు పోలీస్ లైన్స్ నుంచి నమో ఘాట్ వరకు బారులు తీరిన ప్రజలుహర హర మహాదేవ, జై శ్రీరాం అంటూ నినాదాలు చేశారు. బీజేపీ కార్యకర్తలు ప్రధానిపై పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన హెలికాప్టర్‌లో మిర్జామురాద్‌కు చేరుకున్నారు. మిర్జామురాద్ ప్రాంతంలో వస్త్ర తయారీ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా 300 మంది మహిళలతో ముచ్చటించారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లోనే పోలీస్ లైన్స్‌కు, అటు నుంచి రోడ్డు మార్గంలో నమో ఘాట్‌కు వచ్చారు.

ఫ్రాన్స్‌లో రోడ్డెక్కిన 4 లక్షల మంది

ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో నిరసన ప్రదర్శన



పారిస్, మిలన్: ఐరోపాలోని పలు దేశాల్లో నిరసనలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో శనివారం దాదాపు 1,10,000 మంది మార్చ్ నిర్వహించారు. పాఠశాలలకు నిధులు, పెరుగుతున్న ధరలపై గళమెత్తారు. ఆందోళనకారులపైకి పోలీసులు బాష్పవాయు గోళాలను, జల ఫిరంగులను ప్రయోగించారు. ఆందోళనలకు సంబంధించి 64 మందిని పోలీసులు అరెస్టు చేశారు. లియాన్, క్లెమోంట్-ఫెరాండ్, స్ట్రాస్‌బర్గ్, నైస్, నాంటెస్, మార్సెల్లీ నగరాల్లోనూ ఆందోళనలు జరిగాయి. దేశవ్యాప్తంగా శనివారం ఆందోళనల్లో 4,10,000 మంది పాల్గొన్నారని పోలీసులు తెలిపారు. ఇటలీలోని మిలన్‌లో ఆందోళనకారులను అడ్డుకునేందుకు అదనంగా సైన్యాన్ని మోహరించాలని ప్రధాని మెలోనీ ఆదేశించారు. గత వారం ఆందోళనల సందర్భంగా హింసతోపాటు లూటీల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అల్బేనియాలోనూ ఆందోళనలు ఆందోళనలు కొనసాగుతున్నాయి. పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లోనూ ఆందోళనకారులు నిరసనలు తెలిపారు.

కొరియా కంపెనీలకు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ప్రసంగించారు.2024లో సీఎం రేవంత్ రెడ్డి దక్షిణ కొరియా పర్యటనతో ఇరు ప్రాంతాల మధ్య ఆర్థిక భాగస్వామ్యానికి బలమైన పునాది పడిందని భట్టి పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కొరియా ఆర్థిక ప్రగతి నుంచి తెలంగాణ నేర్చుకోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని..విద్య, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సాంకేతికతపై నిరంతర పెట్టుబడులు అభివృద్ధికి దోహదపడతాయన్నారు. పరిశ్రమలతో పాటు విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, స్టార్టప్లు, చిన్న పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. పర్యాటక రంగంలోనూ కొరియా పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయన్నారు.తెలంగాణ పర్యాటక రంగం కోసం రూ.15,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం, అదనంగా మూడు లక్షల ఉపాధి అవకాశాలను సృష్టించడమే లక్ష్యమని భట్టి వెల్లడించారు. పర్యాటక మౌలిక సదుపాయాలు, ఆతిథ్య రంగం, చలనచిత్ర పర్యాటకం, వెల్నెస్ టూరిజం, సాంస్కృతిక అనుభవాల అభివృద్ధిలో కొరియా సంస్థల భాగస్వామ్యాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కొరియా సంస్కృతి, కళలు, సంగీతం, సంప్రదా యాలను ప్రతిబింబించే ఈ వేదుక రెండు దేశాల ప్రజల మధ్య స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి పేర్కొన్నారు. సాంకేతికత, తయారీ, విద్య, ఆవిష్కరణల్లో ఆ దేశం సాధించిన విజయాలు ప్రశంసనీ యమన్నారు. భారత్, కొరియా ప్రజల మధ్య విద్య, కుటుంబ వ్యవస్థ, సంప్రదా యాలు, పెద్దల పట్ల గౌరవం వంటి అంశాల్లో సారూప్యతలు ఉన్నాయని తెలిపారు. విభిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాల కలయికకు హైదరాబాద్ శతాబ్దాలుగా కేంద్రంగా నిలిచిందని చెప్పారు. బతుకమ్మ, బోనాలు, తెలుగు సాంస్కృతిక వారసత్వం, చారిత్రక కట్టడాలు తెలంగాణ ప్రత్యేకతలని వివరించారు. మ్యాప్‌లు చూడండిచార్మినార్, గోల్కొండ కోట, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన రామప్ప దేవాలయం సహా రాష్ట్రంలో అనేక పర్యాటక ఆకర్షణలు ఉన్నాయని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం వంటి బౌద్ధ వారసత్వ ప్రదేశాలు భారత్, తూర్పు ఆసియా దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయగలవన్నారు.కొరియా పర్యాటకులు తెలంగాణను సందర్శించాలని, ఇరు ప్రాంతాల యువత చదువు, పరిశోధన, ఉద్యోగాలు, సృజనాత్మక రంగాల్లో పరస్పరం అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. భట్టి విక్రమార్కకు భారతదేశంలోని రిపబ్లిక్ ఆఫ్ కొరియా రాయబారి హెచ్.ఈ. లీ సియుంగ్-హో స్వాగతం పలికారు.

అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ కరీంనగర్‌లో 20 కి.మీ సైకిల్ ర్యాలీ

- పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో ప్రజల భాగస్వామ్యం కీలకం: సీపీ గౌష్ ఆలం

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 25



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో 20 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించడం, పోలీస్ శాఖకు ప్రజలకు మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, వైద్యులు, ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని చాటారు.

నగర ప్రధాన కూడళ్ల మీదుగా 20 కిలోమీటర్ల ర్యాలీ

పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ బస్‌స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగింది. అనంతరం ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుని కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా మీదుగా తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ చేరుకుని చివరగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ర్యాలీ పొడవునా పాల్గొన్న వారిలో ఉత్సాహం కనిపించింది. అమరవీరుల సేవలను స్మరించుకుంటూ, పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమానికి విద్యార్థులు, వైద్యులు, సైక్లిస్టులు తమ మద్దతును తెలియజేశారు.

అక్టోబర్ 31 వరకు పలు అవగాహన కార్యక్రమాలు

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 31వ తేదీ వరకు కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు ఈ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, యువత ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు. పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధుల పాల్గొనడం ఈ కార్యక్రమంలో ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్‌తో పాటు కమిషనరేట్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేష్ పాసుల, డాక్టర్ కిరణ్, అడ్వకేట్ తిరుపతి, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఇతర సభ్యులు పాల్గొని సైకిల్ ర్యాలీని విజయవంతం చేశారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీ ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు పోలీస్ శాఖ--ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే కార్యక్రమంగా నిలిచింది.



రెడ్‌క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం

- కోల అన్నారెడ్డి, సాయినేని నరేందర్‌లను సత్కరించిన డా. కొండా దేవయ్య

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 25

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఇటీవల ఎన్నికై, నియమితులైన ప్రముఖ ఇంజనీర్, సామాజికవేత్త కోల అన్నారెడ్డి, సాయినేని నరేందర్‌లను తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం కన్వీనర్ డా. కొండా దేవయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. దక్షిణ కాశీ వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు సత్రం వ్యవస్థాపకులు, పటేల్స్ సంఘం అధ్యక్షులైన డా. కొండా దేవయ్య వారిని శాలువాలతో సత్కరించి, శ్రీ రాజరాజేశ్వరి స్వామివారి ప్రతిమలను జ్ఞాపికలుగా అందజేశారు. ఈ సందర్భంగా కోల అన్నారెడ్డి వేములవాడలోని నిత్యాన్నదాన మున్నూరు కాపు సత్రం ఉపాధ్యక్షులుగా కూడా సేవలందిస్తున్నారని పేర్కొంటూ, రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని, భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కర్నె రాజమౌళి పాల్గొని అభినందనలు తెలిపారు. సత్రం ఆర్గనైజింగ్ కార్యదర్శి చిలుక రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

కరీంనగర్‌లో 16,498 మంది పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ పెండింగ్

- తల్లిదండ్రులు వెంటనే స్పందించాలి.. స్కాలర్‌షిప్‌లు, బ్యాంకు సేవల్లో ఇబ్బందులు రాకుండా జాగ్రత్త పడాలి

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 25

జిల్లాలోని పిల్లలకు సంబంధించిన ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్‌పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తున్నారు. కరీంనగర్ ప్రాంతంలో మొత్తం 16,498 మంది పిల్లల బయోమెట్రిక్ అప్‌డేట్ పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. అర్హులైన పిల్లల ఆధార్ వివరాలను సకాలంలో అప్‌డేట్ చేయించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కొన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్‌పై తగిన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. బయోమెట్రిక్ వివరాలు అప్‌డేట్ చేయకపోతే కొన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, స్కాలర్‌షిప్ దరఖాస్తులు, బ్యాంకు కేవైసీ వంటి సేవల సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఆధార్ నిబంధనల ప్రకారం, పిల్లలకు 5 సంవత్సరాల వయస్సు పూర్తయిన తర్వాత ఒకసారి, 15 సంవత్సరాల వయస్సు పూర్తయిన తర్వాత మరోసారి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించాలి. ఐదేళ్లు పూర్తయిన పాఠశాల విద్యార్థులు, అలాగే 15 ఏళ్లు పూర్తయిన పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు తమ ఆధార్ బయోమెట్రిక్ వివరాలు అప్‌డేట్ అయ్యాయో లేదో పరిశీలించుకోవాలి. తల్లిదండ్రులు సమయం కేటాయించి అర్హులైన పిల్లల బయోమెట్రిక్ అప్‌డేట్‌ను సమీప ఆధార్ సేవా కేంద్రంలో చేయించుకోవాలని కోరుతున్నారు. ఆధార్ కార్డు డీయాక్టివేట్ అవుతుందని ఆందోళన చెందడం కంటే, అధికారిక ఆధార్ కేంద్రంలో వివరాలను ధ్రువీకరించుకుని అవసరమైన అప్‌డేట్‌ను సకాలంలో పూర్తి చేయడం మంచిది.

Karimnagar MBU Pending Data

S.No	Mandal	5 To 15	15Above	Total
1	JAMMIKUNTA	2001	543	2544
2	Huzurabad	2417	528	2945
3	Ganneruvaram	259	19	278
4	Gangadhara	633	578	1211
5	Ellandakunta	215	99	314
6	Choppadandi	1068	378	1446
7	Chigurumamidi	278	185	463
8	Karimnagar	9652	6846	16498
9	Karimnagar Rural	946	513	1459
10	Kothhapalle	1551	1620	3171
11	Manakondur	950	378	1328
12	Ramadugu	1210	289	1499
13	Saidapur V	330	139	469
14	Shankarapatnam	572	206	778
15	Thimmapur	617	757	1374
16	Veenavanka	509	128	637
	Total	23208	13206	36414

సిరిసిల్లలో నేడు కేటీఆర్ పర్యటన

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 25 ప్రజా తీర్పు



బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు సోమవారం సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటించనున్నారని, బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆదివారం తెలిపారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట లో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో అదేవిధంగా నేటి సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో సిరిసిల్ల శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొంటారని ఇట్టి కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనీ విజయవంతం చేయాలని బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.



ఎల్ ని నో "సాకుతో బియ్యం అడ్డగోలుధరలు

- కృత్రిమ కొరత సృష్టిస్తున్న బ్లాక్ మార్కెట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి
- రైస్ మిల్లులపై టాస్క్ ఫోర్స్ అధికారులు పౌరసరపరాధికారులు చర్యలు తీసుకోవాలి
- ఎంసీపీఐయూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 25

ఎంసీపీఐయు పార్టీ కార్యాలయం లో ఎం సి పి ఐ యూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ మార్కెట్లో ఎల్ ని నో వాతావరణ పరిస్థితులను సాకుగా చూపిస్తూ, సాధారణ ప్రజల ప్రధాన ఆహారమైన బియ్యం ధరలను అడ్డగోలుగా పెంచి విక్రయించడాన్ని ఎం సి పి ఐ యు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది ప్రకృతి వైపరీత్యాన్ని సాకుగా మార్చుకొని కొంతమంది స్వార్థపర వ్యాపారులు బియ్యం నిల్వలను అక్రమంగా దాచి ఉంచి బ్లాక్ మార్కెట్ కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని మండిపడ్డారు సాధారణ మధ్యతరగతి, పేద ప్రజలు కొనుగోలు చేసే సన్నబియ్యం ధరలను సైతం కిలోకు 60 రూపాయల నుండి 95 రూపాయల వరకు పెంచి సామాన్యుడి రక్తాన్ని పిండుతున్నారని ఎల్ ని నో వల్ల దిగుబడి తగ్గిన మాట వాస్తవమే అయినప్పటికీ దానిని ఆసరాగా చేసుకొని బ్లాక్ మార్కెట్ కేటు గాళ్లు చేస్తున్న దోపిడీకి హద్దు అదుపు లేకుండా పోయిందని అన్నారు అధికారులు తక్షణమే స్పందించి బియ్యం హోల్సేల్ వ్యాపార కేంద్రాలు, మిల్లులపై టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం అక్రమ నిల్వలను బయటకు తీసి నియంత్రిత ధరకు బియ్యం లభించేలా చూడాలని లేని పక్షంలో ఎంసీపీఐయూ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, సంబోధి రాజేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

జగిత్యాలను కరువు జిల్లాగా ప్రకటించాలి

- బిజెపి ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) అక్టోబర్ 26:



జగిత్యాల జిల్లాలో ని ఆయా మండలాల్లో రైతాంగం సాగు చేస్తున్న వరి,పత్తి,మొక్కజొన్న, పసుపు పంటలు ఎల్ ని నో ప్రభావంతో ఎండిపోయే ప్రమాదం ఉన్నందున జగిత్యాల ను కరువు జిల్లాగా ప్రకటించి, సహాయక చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు యాదవ్ ఓ ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎల్ ని నో ప్రభావంతో వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో, బావుల్లో పంట సాగుకు సరిపడా నీరందడం లేదని, దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కరెంటు కోతల వల్ల రైతులంతా తీవ్ర ఆవేదన చెందుతున్నారని రాంబాబు యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జగిత్యాలను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి, రెండు వేల కోట్ల నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికార యంత్రాంగం అన్ని గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలన చేసి, పంట నష్టపోతున్న రైతుకు ఎకరాకు 40 వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. కరువుతో అల్లాడిపోతున్న ప్రజలందరికీ తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టడంతో పాటు నిత్యవసర సరుకులు కూడా అందించాలని అన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..

- ఘనంగా కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

హైదరాబాద్,అక్టోబర్ 25(ప్రజాతీర్పు)



ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యువ నాయకులు ముడి సురేష్(లడ్డు) మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్ముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బొమ్మ సురేష్, గాదె సంజయ్ గౌడ్ పలువురు మహిళలు నాయకులు పాల్గొన్నారు.

మామిడిగట్టు గ్రామంతో కురుమల తరతరాల బంధం తెగిపోనుందాలి

- బీరప్ప దేవుని మాన్యం భూమిని కాపాడాలి
- కురుమల చరిత్ర, ఆస్తిత్వాన్ని పరిరక్షించాలి

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 25

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని మామిడిగట్టు గ్రామంతో కురుమలకు తరతరాలుగా విడదీయలేని అనుబంధం ఉంది. గొర్రెల పెంపకాన్ని ప్రధాన వృత్తిగా చేసుకొని జీవనం సాగించిన కురుమ కుటుంబాలు గతంలో ఎదురైన ఇబ్బందుల కారణంగా తమ స్వగ్రామాన్ని విడిచిపెట్టి, భక్తవర్ ఖాన్ భూములు ఇచ్చినట్లు తమ పెద్దలు చెప్పిన చరిత్ర ఆధారంగా గంగారం గ్రామానికి వెళ్లి స్థిరపడ్డారు. అయితే, తమ పూర్వీకుల కులదైవమైన బీరప్ప దేవుడిని మాత్రం వారు విడిచిపెట్టలేదు. మామిడిగట్టు గ్రామంలో సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బీరప్ప దేవాలయం కురుమల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. తమ పూర్వీకులు ఆరాధించిన బీరప్ప దేవుడికి సంబంధించిన ఈ స్థలంలో ప్రతి సంవత్సరం పసక పిల్ల, మైల పిల్ల పండుగలతో పాటు రెండున్నర సంవత్సరాలకు ఒకసారి పెద్ద పండుగ, బీరప్ప కళ్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. అనేక కుటుంబాలు తమ మొక్కులు చెల్లించుకుంటూ తరతరాలుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాయి. మామిడిగట్టు గ్రామాన్ని విడిచిపెట్టినప్పటికీ, బీరప్ప దేవాలయంతో తమకున్న అనుబంధాన్ని కురుమలు ఎన్నడూ విడిచిపెట్టలేదు. పండుగల సమయంలో మామిడిగట్టు గ్రామ ప్రజలు కూడా కురుమలకు అండగా నిలుస్తూ, పరస్పర ప్రేమాభిమానాలతో దశాబ్దాలుగా ఈ బంధాన్ని కొనసాగిస్తున్నారు. అయితే, బీరప్ప దేవునికి సంబంధించినదిగా కురుమలు భావిస్తున్న మూడు ఎకరాల మాన్యం భూమి విషయంలో ప్రస్తుతం ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ధరణి భూ రికార్డుల్లో ఈ భూమి ఇతర వ్యక్తుల పేర్లపై నమోదైనట్లు తమకు తెలిసిందని కురుమలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భూమికి సంబంధించిన అసలు హక్కులు, పాత రికార్డులు, ప్రస్తుత రెవెన్యూ నమోదులను అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం



శ్రావణపల్లి ప్రాంతంలో ప్రతిపాదిత ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు కారణంగా శ్రావణపల్లితో పాటు మామిడిగట్టు తదితర గ్రామాల భవిష్యత్తుపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రాజెక్టు వల్ల మామిడిగట్టు గ్రామం తరలింపు పరిధిలోకి వస్తే, అక్కడి బీరప్ప దేవాలయం పరిస్థితి ఏమిటి? తరతరాలుగా కొనసాగుతున్న ఆచారాలు, పండుగలు ఎలా కొనసాగాలి? దేవుని మాన్యం భూమికి సంబంధించిన హక్కులను ఎలా పరిరక్షించాలి? అనే ప్రశ్నలు కురుమ సమాజాన్ని కలవర పెడుతున్నాయి.

కురుమల డిమాండ్లు

1.బీరప్ప దేవునికి సంబంధించినదిగా భావిస్తున్న మూడు ఎకరాల భూమిపై పాత రికార్డులు, ప్రస్తుత రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలి.

2.భూమి హక్కులకు సంబంధించిన వివాదాన్ని నిష్పక్షపాతంగా విచారించి, అక్రమ నమోదులు జరిగినట్లు తేలితే చట్టప్రకారం సరిదిద్దాలి.

3.శ్రావణపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు పరిధిలో మామిడిగట్టు గ్రామం, బీరప్ప దేవాలయానికి ఎదురయ్యే ప్రభావంపై స్పష్టమైన అధికారిక సమాచారం అందించాలి.

4.గ్రామం తరలింపు జరిగే పరిస్థితి ఉంటే, బీరప్ప దేవాలయం, మాన్యం భూమి, సంప్రదాయ పూజలు, పండుగల పరిరక్షణపై కురుమ సమాజంతో సంప్రదించి తగిన నిర్ణయం తీసుకోవాలి.

5.బీరప్ప దేవాలయ చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని గుర్తించి, కురుమల ఆధ్యాత్మిక హక్కులు, సంప్రదాయాలు కొనసాగేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. కురుమలకు బీరప్ప దేవాలయం కేవలం ఒక గుడి మాత్రమే కాదు. అది వారి పూర్వీకుల జ్ఞాపకం, తరతరాల విశ్వాసం, సామాజిక ఐక్యతకు ప్రతీక. మామిడిగట్టు గ్రామంతో ఉన్న అనుబంధం వారి చరిత్రలో విడదీయలేని భాగం.తమ పూర్వీకుల భూములను వదులుకున్నా, తమ కులదైవాన్ని మాత్రం వదులుకోని కురుమల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. బీరప్ప మాన్యం భూమి హక్కులను కాపాడటంతో పాటు, మామిడిగట్టు గ్రామ చరిత్ర, దేవాలయ భవిష్యత్తు, కురుమల ఆస్తిత్వాన్ని పరిరక్షించేందుకు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలి. మామిడిగట్టు చరిత్ర కనుమరుగవకూడదు... బీరప్ప దేవుని సంప్రదాయం అంతరించకూడదు... కురుమల తరతరాల ఆస్తిత్వం కాపాడబడాలి. చిర్రం రమేష్ కురుమ సంఘం జిల్లా సెక్రటరీ

రూ.200 కోట్లతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్' నిర్మాణానికి శంకుస్థాపన

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 25.



పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లిలో రూ.200 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్' నిర్మాణ పనులకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ప్రధాన ముఖ్యాంశాలు:

అధునిక వసతులు: 25 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 2,500 నుండి 2,600 మంది విద్యార్థులకు (6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు) ఒకే ప్రాంగణంలో ఆధునిక వసతులతో విద్యనందించేలా ఈ పాఠశాలను నిర్మిస్తున్నారు.

వచ్చే విద్యా నాటికి: రాష్ట్రవ్యాప్తంగా కనీసం 10 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో తరగతులు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాటిపల్లి పనులను 18 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

సంక్షేమ చర్యలు: గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడంతో పాటు నాణ్యమైన భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు అందించడానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది.

సామాజిక ఐక్యత: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులందరూ ఒకే చోట చదువుకునేలా ఈ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దల చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

సూపర్ ఎల్‌ఐనో ఎదుర్కొనేలా: కరువు పరిస్థితులను, సూపర్ ఎల్‌ఐనో ప్రభావాన్ని రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి సమష్టిగా ఎదుర్కోవాలని మంత్రులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రసన్నాంబ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



టేకులపల్లి మండలం శ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీ జగదాంబ దేవి ఆలయంలో 'తండా నిద్ర' కార్యక్రమ పోస్టర్ల ఆవిష్కరణ

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 25

మండలంలోని శ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీ జగదాంబ దేవి ఆలయంలో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న తండా నిద్ర కార్యక్రమ పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం టేకులపల్లి మండల అధ్యక్షుడు భూక్య దేవ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. పోస్టర్లను సేవాలాల్ సేన రైతు సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్, జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్, రైతు సేన జిల్లా అధ్యక్షుడు పాపావత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య దళసింగ్ నాయక్ , టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్‌లి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కిషోర్ సింగ్ నాయక్, మాజీ ఎంపీటీసీ బాలకృష్ణ నాయక్, గోల్యా తండా సర్పంచ్ నాకా నాయక్, సుక్కాల బోడు సర్పంచ్ రామా నాయక్, శ్రీ జగదాంబ దేవి గురూజీ శ్రీశ్రీ గణేష్ మహారాజ్, ఆలయ కమిటీ చైర్మన్ భూక్య గన్నా నాయక్, హేమాలిని యూనియన్ అధ్యక్షులు బాలాజీ నాయక్, మంచా నాయక్, దళ్ సింగ్ నాయక్, గణేష్ నాయక్, ధరావత్ కోక్య నాయక్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గిరిజన తండాల్లో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, గిరిజనుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధిపై అవగాహన కల్పించడం, తండాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భూక్య దేవ్ సింగ్ నాయక్, స్వామి నాయక్, రమేష్ నాయక్, నరేష్ నాయక్, దాలియా నాయక్, బుజ్జి బాయ్, రవీందర్ నాయక్, వాసు నాయక్, వంశీ నాయక్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్య శారద

నర్సంపేట: అక్టోబర్ 25 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ



నర్సంపేట నియోజకవర్గానికి మంజూరైన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఆజ) ఏర్పాటులో భాగంగా నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ప్రతిపాదిత స్థలాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి , జిల్లా కలెక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.45 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో సెంటర్ భవన నిర్మాణంతో పాటు అవసరమైన ఆధునిక సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆజ సెంటర్ అందుబాటులోకి వస్తే స్థానిక యువతకు వివిధ రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నైపుణ్య శిక్షణ పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, మెరుగైన ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



30న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీని జయప్రదం చేయండి

- కనీస వేతనాలు సమాన పనికి సమాన వేతనం కొరకు పోరాడుదాంలి

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) అక్టోబర్ 25

ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధం రాష్ట్ర జనరల్ బాడీ ఈ నెల 30న ఇల్లందు ఎల్లన్న విజ్ఞాన భవనంలో జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు టేకులపల్లి సింగరేణి హైటెక్ కాలనీలో కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ గుగులోత్ మదర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి ఏరియా కార్యదర్శి జరుపూల సుందర్ పాల్గొని మాట్లాడుతూ. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, 9 సంవత్సరాల నుండి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు 2016లో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిచ్చిన ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఐక్య ఉద్యమాల కొరకు ఈ నెల 30న ఇల్లందులో జరుగు జనరల్ బాడీ సమావేశాన్ని సింగరేణి కాంట్రాక్టు కార్మికులు యూనియన్ల కతీతంగా జనరల్ బాడీ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రీజియన్ నాయకులు ప్రసాద్, శివయ్య ఎర్రమ్మ బాలు,రవి సూర్య,భోజియా నాగమణి,జ్యోతి, సోమ్లా, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



హామాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 25

హమాలీకార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర అధ్యక్షుడుకొక్కుసారంగ పాణి కోరారు. ఆదివారం టేకులపల్లి లో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని అదేవిధంగా ప్రభుత్వం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షుడు బోడ మంచ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హమాలి పనిని నమ్ముకున్న కార్మికులు వయసు మీద పడినంక ప్రభుత్వం నుండి ఎలాంటి పింఛన్ సౌకర్యం లేకపోవడంతో వృద్ధాప్యంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కావున హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని లేని యెడల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. హమాలి కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ హమాలీ నాయకులు, భూక్య బాలాజీ, బోడా మంచ, దల్ సింగ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు..

అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న దళితులకు యజమాన్య హక్కులు కల్పించాలి మాదిగ హక్కుల దండోరా

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 24



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ అధ్వర్యం లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ , రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా, దళితులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములకు యాజమాన్యపు పట్టాలు హక్కులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ రాష్ట్రాల్లో చాల సంవత్సరాల నుండి అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న దళితులకు ఎస్సీ ఎస్టీ లకు యజమాన్యపు హక్కులు కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో లో ప్రకటించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన కూడా దళితుల సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములకు ఇప్పటి వరకు యజమాన్యపు హక్కులు కల్పించలేదని అన్నారు వెంటనే అసైన్డ్ భూముల లబ్ధిదారులకు యజమాన్యపు హక్కులు కల్పించాలి అలాగే ఎస్సీ ఎస్టీ లు వారి భూములను సాగుచేసుకుంటున్న కొందరు మాత్రం రాజకీయ అండతో ఆర్థిక బలంతో అధికారుల అండతో భూమి పట్టా ఉండి సాగు చేసుకుంటున్న దళిత రైతులకే తెలియకుండా వారి పేరు మీద పట్టా చేసుకుంటున్నారని అన్నారు మా పట్టా భూములను మాకు తెలియకుండా మీరెలా పట్టా చూపించు కుంటారు అని అడిగితే మీరు మీ దిక్కు ఉన్న చోట చెప్పుకోండి ,మాకు కోర్టు నుండి కూడా అనుకూలంగా ఉంది అంటున్నారు కోర్టు కేసులు తెలియని నా దళితులు వారి భూమిని వారు తిరిగి దక్కించు కోవడానికి ఏమి చేయాలో తెలియక అధికారుల చుట్టి ఆఫీస్ ల చుట్టు తిరుగు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అందువల్ల అలా చేస్తున్న వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి కటినంగా శిక్షించాలని అన్నారు అదే సమయంలో 12 లక్షల అంబేద్కర్ అభయ హస్తం ఇప్పటి వరకు ఉసే లేదని మండి పడ్డారు,అలాగే రాజీవ్ యువ వికాస్ అమలు చేస్తామని అర్హులు అయిన నిరుపేద ఆశ వాసులు అర్జీలు పెట్టుకుంటే ఆ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని మద్యలోనే నిలిపివేయడం చాల బాధాకరం అని అన్నారు వెంటనే వీటిని అమలు చేయాలి లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుంచుకుంటుందని హెచ్చరించారు.



పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- ఐబీ తాండూరులో విద్యార్థులతో సైకిల్ ర్యాలీ..

దేశభక్తి, సామాజిక బాధ్యతపై అవగాహన

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 25

తాండూర్: విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ ఆదివారం ఐబీ తాండూరులో విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా తాండూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీ ఐబీ సెంటర్ నుంచి ప్రారంభమై బ్యాంక్ అండర్ బ్రిడ్జి వరకు కొనసాగింది. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు పోలీస్ అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడం, ప్రజలకు పోలీసుల సేవలపై అవగాహన కల్పించడం ర్యాలీ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా తాండూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, వారి సేవా స్ఫూర్తి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి స్ఫూర్తితో దేశ సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



అనాథ మృతదేహానికి పద్మశాలి సంఘం అంత్యక్రియలు

కోరుట్ల అక్టోబర్ 25 ప్రజాతీర్పు

పట్టణంలోని కాలేజీ గ్రౌండ్‌లో అనాథగా మరణించిన శ్రీరాముల లింబాద్రి మృతదేహానికి పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ సమాచారం మేరకు సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, ఆడెపు నరేష్ తదితరులు మృతదేహాన్ని స్మశానవాటికకు తరలించి అంత్యక్రియలు జరిపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వసీం, అమీర్, సమీర్, గుద్దేటి విజయ్, సంకోజి రవి, వీరభద్ర శ్రీనివాస్, లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రేపు సీఎం నివాస ముట్టడిని విజయవంతం చేయాలి

ఉద్యమకారుల సంఘాల ఐక్యవేదిక పిలుపు

(జక్కుల శ్రీకాంత్ ప్రజా తీర్పు ప్రతినిధి) అక్టోబర్ 25

కరీంనగర్: తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, అర్హులకు గుర్తింపు, గౌరవం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం ఉమ్మడి జిల్లా చైర్మన్ జీవన్ ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి బొల్లం లింగమూర్తి, నగర అధ్యక్షుడు గొడిశల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అక్టోబర్ 26న సీఎం రేవంత్ రెడ్డి నివాస ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి, ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించాలని వారు కోరారు. 33 జిల్లాల ఉద్యమకారులు సంఘాలకు అతీతంగా ఐక్యంగా తరలివచ్చి తమ హక్కుల సాధనకు కృషి చేయాలని రాష్ట్ర కార్యదర్శి బొల్లం లింగమూర్తి పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, పోరాట సమితి, ఉద్యమకారుల వేదిక, తెలంగాణ జేఏసీ, మలిదశ ఉద్యమకారుల పోరాట సమితి, ఐక్య కార్యాచరణ కమిటీ తదితర సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం గౌరవ అధ్యక్షులు కలర్ సత్తన్న, రాచకొండ సత్యనారాయణరావు, మెతుకు సత్యం, పొన్నం శ్రీధర్ గౌడ్, మంద వెంకన్న, పల్లె నారాయణ గౌడ్, సత్తినేని శ్రీనివాస్, తోట రాకేశ్, పెద్దపల్లి మధుసూదన్, కడారి ఐలయ్య యాదవ్ తదితరులతో పాటు మహిళా నాయకురాళ్లు కంజర్ల రేణుక, వొగెటి బిందు, కారంగుల సుజాత, గడ్డం లత, ఉప్పరి శారద, కొరివి పద్మ, అనబోయిన రజిత, మెరుగు పద్మ పాల్గొన్నారు.

86 నెలల్లో 23 మరణశిక్షలు.. జడ్జి బదిలీ

ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్, బరేలీలోని తన పోస్టింగ్‌ల కాలంలో మొత్తం 36 మరణశిక్షలు విధించిన జడ్జి రవికుమార్ దివాకర్‌ను ముజఫర్‌నగర్‌లోని ఫాస్ట్‌ట్రాక్ కోర్టు నుంచి ఫ్యామిలీ కోర్టుకు బదిలీ చేశారు. తాజా ఉత్తర్వు ద్వారా ఆయనను కుటుంబ కోర్టు అదనపు ప్రిన్సిపల్ జడ్జిగా నియమించారు. హైప్రొఫైల్ క్రిమినల్ తీర్పులు, పెండింగ్ కేసుల ఉపసంహరణపై తలెత్తిన ప్రశ్నల నడుమ ఈ బదిలీ ప్రాధాన్యత సంతరించుకుంది. 'ది ఎకనమిక్ టైమ్స్' నివేదిక ప్రకారం ముజఫర్‌నగర్‌లో 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో ఆయన 11 కేసుల్లో 23 మరణ శిక్షలు విధించారు.

ధర్మపురి బస్‌స్టేషన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన

- రూ. 2.57 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక సౌకర్యాల కల్పన
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం, అడ్లూరి

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు ఎండపల్లి)
అక్టోబర్ 25:

ధర్మపురి బస్‌స్టేషన్‌ను ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునిక సౌకర్యాలతో మరింత అభివృద్ధి చేసేందుకు రూ. 2.57 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆధునీకరణ పనులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.ముందుగా మంత్రులు ధర్మపురి శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయాన్ని సందర్శించగా, ఆలయ పండితులు అర్చకులు వేద మంత్రోచ్చరణాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని మంత్రులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఇరువురు మంత్రులకు అందజేశారు.



అనంతరం ధర్మపురి బస్ స్టేషన్ లో ఆధునిక సౌకర్యాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. దీంతో ధర్మపురి బస్ స్టేషన్ లో

ప్రయాణికులకు మెరుగైన వసతుల కోసం ప్రాజెక్టులో భాగంగా రెండు ప్లాట్‌ఫారాల విస్తరణ, సీసీ పేవ్‌మెంట్, గ్రానైట్ ఫ్లోరింగ్, భవనానికి ఏసీపీ క్లాడింగ్, కొత్త మరుగుదొడ్ల నిర్మాణం, సెప్టిక్ ట్యాంక్ ఏర్పాటు, రూఫ్ స్లాబ్, సీలింగ్ మరమ్మత్తుల తో పాటు వర్షపు నీటి పారుదల వ్యవస్థ అభివృద్ధి, పెయింటింగ్, పల్లపు ప్రాంతాల్లో కంకర వేయడం, ల్యాండ్‌స్కేపింగ్, విద్యుదీకరణ, పంప్‌సెట్‌తో కూడిన బోర్‌వెల్ లు ఏర్పాటు కానున్నాయి.

ఆర్టీసీ సేవల విస్తరణ కోసం ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటుకు చర్యలు

– మంత్రి పొన్నం ప్రభాకర్

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించిందని, ఇప్పటివరకు సుమారు 360 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా మహిళలకు దాదాపు రూ. 13 వేల కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు.ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలు విస్తరించడంతో పాటు బాసర, భద్రాచలం, ధర్మపురి, గూడెం, కాళేశ్వరం తదితర పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ధర్మపురి నుంచి ముంబైకి ఏసీ బస్సు నడిపే ప్రతిపాదనను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 1993లో ప్రారంభమైన ధర్మపురి బస్‌స్టేషన్‌ను ఆధునిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని, ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటు చేయాలన్న స్థానిక ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఎన్నికలకు ముందే డిపో నిర్మాణానికి శంకుస్థాపన జరిగేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని మంత్రి పొన్నం వెల్లడించారు.

పుష్కరాల అభివృద్ధికి రూ. 226 కోట్లు

– మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

అనంతరం మంత్రి అడ్లూరి మాట్లాడుతూ 2027 లో గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని పుణ్యక్షేత్రాలు, ఘాట్లు, రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ధర్మపురి ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 10 కోట్లు, పుష్కర ఘాట్లు, బైపాస్ రహదారులు తదితర అభివృద్ధి పనులకు సుమారు రూ. 226 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, బస్‌స్టేషన్ ఆధునీకరణతో వారికి మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఆలయాలు, ఘాట్లు, రహదారుల అభివృద్ధితో పుష్కరాల సమయంలో భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఆర్.టి.సి. అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ద్వారకా నగర్ కాలనీ ఫేస్-1 నూతన కమిటీ ప్రమాణస్వీకారం

- కాలనీని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తాం.
- నూతన కమిటీని ఎన్నుకున్న కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు.
- నూతన అధ్యక్షుడు బుడిగ బాలరాజ్ గౌడ్.

మేడిపల్లి, అక్టోబర్ 25. (ప్రజాతీర్పు)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల డివిజన్ పరిధిలోని ద్వారకా నగర్ కాలనీ ఫేస్-1 నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. నూతన అధ్యక్షుడుగా బుడిగ బాలరాజ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సమాధుల చిన్న కాశయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా పస్తం శెట్టి సందీప్, జనరల్ సెక్రటరీగా మడిగ కిషోర్, కోశాధికారిగా పొడిశెట్టి శ్యాం కుమార్, జనరల్ సెక్రటరీలు నారి శివ, తట్టారి శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా పొత్తగానీ మధు గౌడ్, మధును ఆంటోనీ, మేకల క్రాంతి కుమార్, చాగంటి శ్రీనివాస్, పొన్నగంటి భాస్కర్, భయ్యా యాదగిరి యాదవ్ తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బుడిగ బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ అధ్యక్షులుగా తమను గెలిపించిన కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి ఏకైక లక్ష్యంగా అందరిని కలుపుకొని నూతన కమిటీ సభ్యులందరూ సమిష్టిగా కృషి చేస్తామని, రాజకీయ నాయకులను, అధికారులను అనుసంధానం చేస్తూ ద్వారకా నగర్ కాలనీ ఫేస్-1 ను ఆదర్శంగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఏడుపాయల ఆలయంలో తప్పిపోయిన మూడేళ్ల బాలిక

క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగింత

మెదక్, అక్టోబర్ 25 (ప్రజా తీర్పు ప్రతినిధి):

ఏడుపాయల వన దుర్గామాత ఆలయ ప్రాంగణంలో తప్పిపోయిన మూడేళ్ల బాలికను ఆలయ సిబ్బంది గుర్తించి, క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న స్వరూప రాణి, భవాని అనే సిబ్బందికి సుధీక్షిత (3) అనే చిన్నారి ఏడుస్తూ కనిపించింది. వెంటనే స్పందించిన సిబ్బంది బాలికను ఓదార్చి, ఆమె వివరాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో బాలిక తల్లిదండ్రులు ప్రవీణ్ కుమార్, రేణుకగా గుర్తించారు. వీరు మెదక్ జిల్లా, మెదక్ మండలం, మంబోజిపల్లి గ్రామానికి చెందినవారు. సిబ్బంది చొరవతో తల్లిదండ్రులను గుర్తించి, చిన్నారిని వారికి క్షేమంగా అప్పగించారు. తమ కుమార్తెను సురక్షితంగా అప్పగించిన సిబ్బందికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాలకు, జాతరలకు, ఇతర రద్దీ ప్రాంతాలకు పిల్లలతో వచ్చే తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, చిన్నారులను నిరంతరం గమనిస్తూ వారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.





ఘనంగా పలిగిరి 25 వసంతాల పాటల పండుగ...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 25.

జానపద గాయకుడు, రచయిత, తెలంగాణ ఉద్యమ కారుడు పలిగిరి రాజేందర్ 25 వసంతాల పాటల ప్రస్థానం ఆద్యంతం రక్తి కట్టించింది. ఆదివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 25 సంవత్సరాలలో పలిగిరి రాజేందర్ అనుభవాలను కళాశ్రీ అధినేత గుండేటి రాజు, గానకోకిల అధినేతలు గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, ఎలిగేటి రాజేంద్రప్రసాద్ లు కొనియాడారు. దాదాపు ఉమ్మడి జిల్లాకు చెందిన 200 కళా కారులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పలిగిరి రాజేందర్ ను కళా కారులందరు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తన ఉన్నతికి కారణమైన తల్లి దండ్రులను రాజేందర్ ఘనంగా సన్మానించాడు, యూ ట్యూబ్ ఫేం బోగే అశోక్ వాఖ్యానం ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో బుర్ర సతీష్ గౌడ్, ఓరుగంటి శేఖర్, గడ్డం రమేష్, అభి, పొద్దుపొడుపు శంకర్, దేవరశెట్టి జనార్దన్, పులి గోవర్ధన్, కొప్పుల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



కన్స్యూమర్ ఫీల్డ్ ఫోర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అక్కు శ్రీనివాస్ విజయం

14 ఓట్ల ఆధిక్యంతో సమీప ప్రత్యర్థిపై గెలుపు

(జక్కుల శ్రీకాంత్ ప్రజాతీర్పు ప్రతినిధి)అక్టోబర్ 25

కరీంనగర్: కరీంనగర్ కన్స్యూమర్ ఫీల్డ్ ఫోర్స్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో అక్కు శ్రీనివాస్ విజయం సాధించారు. ముగ్గురు అభ్యర్థులు పోటీ పడిన ఈ ఎన్నికల్లో చివరి వరకు ఉత్కంఠ నెలకొంది.మొత్తం 230 ఓట్లు పోలవగా, అక్కు శ్రీనివాస్‌కు 118 ఓట్లు, చిదురాల రామ్ మోహన్‌కు 104 ఓట్లు, రియాజ్‌కు 8 ఓట్లు వచ్చాయి. దీంతో తన సమీప ప్రత్యర్థి చిదురాల రామ్ మోహన్‌పై 14 ఓట్ల ఆధిక్యంతో అక్కు శ్రీనివాస్ గెలుపొందారు.విజయం అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పిట్టల మధు, మీడియా కన్వీనర్ చిట్టిమల్ల మహేందర్, సమన్వయకర్త తాటిపల్లి గణేష్, మాజీ అధ్యక్షుడు అరుకుల నాగరాజు, మాజీ కార్యదర్శి మేదిచెలిమి శేఖర్, సలహాదారుడు దూలం మల్లిక్, న్యాయ సలహాదారు కాడర్ల శ్రీనివాస్, ఎన్నికల కమిటీ సభ్యుడు శ్రీనివాస్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



బోడుప్పల్లో అంబేద్కర్ జ్ఞానమాల ఓ చారిత్రక ఘట్టం!

- 401 ఆదివారాలుగా నిర్విరామంగా కొనసాగుతున్న అంబేద్కర్ ఆశయ సాధన యజ్ఞం.
- అంబేద్కర్ భావజాల వ్యాప్తికి నత్తి మైసయ్య కృషి ఆదర్శనీయం

మేడిపల్లి, అక్టోబర్ 25 ప్రజాతీర్పు:

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా బోడుప్పల్లో చేపట్టిన జ్ఞానమాల కార్యక్రమం చారిత్రక ఘట్టంగా నిలిచిందని పలువురు ప్రముఖులు కొనియాడారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో వరుసగా 401వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జననాట్యమండలి మాజీ నాయకులు, ప్రజాకవులు సంజీవ, రాజనర్సింహ, ప్రొఫెసర్ ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, బీజేపీ నాయకుడు గోనె శ్రీనివాస్, బంగారు మైసమ్మ ఆలయ చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి, భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, బుడిగ జంగాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తూర్పాటి యాదయ్య, వెంకట్రావు తదితరులు హాజరయ్యారు. అనంతరం ముఖ్య అతిథులను నత్తి మైసయ్య శాలువాలతో ఘనంగా సన్మానించి అంబేద్కర్ చిత్రపటాలు, భారత రాజ్యాంగ పుస్తకాలను బహూకరించారు.

అంబేద్కర్ ఆశయాల వ్యాప్తిలో మైసయ్య సేవలు చిరస్మరణీయం.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో సుదీర్ఘ నిరాహార దీక్షలు, పోరాటాలతో బోడుప్పల్ పేరును రాష్ట్రవ్యాప్తంగా వినిపించిన ఉద్యమ నాయకుడు నత్తి మైసయ్య అని కొనియాడారు. అదే పోరాట స్ఫూర్తితో అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఆదివారం నిర్విరామంగా జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. 401 వారాలుగా యువతను, రాజకీయ నాయకులను, ప్రజలను అంబేద్కర్ భావజాలం వైపు చైతన్యపరుస్తూ సామాజిక బాధ్యతను చాటుతున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమం ఇతర ప్రాంతాలకు సైతం ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు నత్తి మైసయ్యను ఘనంగా సన్మానించారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత: నత్తి మైసయ్య.

అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రారంభించిన జ్ఞానమాల కార్యక్రమం 401 ఆదివారాలుగా విజయవంతంగా కొనసాగడం వెనుక సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అంబేద్కర్ అభిమానుల సహకారం ఎంతో ఉందన్నారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి ఇంట్లో రాజ్యాంగ పుస్తకం ఉండాలని, యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇటికల రవీందర్, బోడుప్పల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శివ, రాపోలు వెంకటేష్, గరుగుల యాకయ్య, బండారి సాయి, రామకృష్ణ, జడ శ్రీనివాస్, బెక్కం శివ, చిల్ల అంజయ్య, కంచ సతీష్, వల్లపు శీను, వై. శ్రీనివాస్‌తో పాటు అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రూ. 2 కోట్లతో నిర్మించిన గిరిజన బాలికల నూతన వసతి గృహం ప్రారంభం

- విద్యార్థినులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభం

నర్సంపేట రూరల్, అక్టోబర్ 25, ప్రజా తీర్పు ప్రతినిధి:

నర్సంపేట పట్టణంలో గిరిజన బాలికల సౌకర్యార్థం రూ. 2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన గిరిజన బాలికల వసతి గృహాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ, నర్సంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా గదులు సరిపోకపోవడాన్ని గుర్తించినట్లు తెలిపారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న వసతి సమస్యను పరిష్కరించి, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో రూ. 2 కోట్ల వ్యయంతో నూతన వసతి గృహాన్ని నిర్మించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం గిరిజన బాలికల వసతి గృహంలో సుమారు 300 మంది విద్యార్థినుల వసతికి వీలు గా ఈ వసతి గృహాన్ని నిర్మించడం జరిగిందని, దాదాపు 260 మంది



ప్రస్తుతం వసతి పొందుతూ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.

విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా వసతి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా వారికి అనుకూలమైన వాతావరణం కల్పించవచ్చన్నారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో విద్యార్థినులకు వసతి పరంగా ఇబ్బందులు తగ్గి, చదువుపై మరింత దృష్టి సారించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థినులు కళాశాల విద్యలో రాణించేందుకు , వసతి గృహాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ఎంతో ముఖ్యమని అన్నారు.

బాలికలకు మెరుగైన వసతి, నాణ్యమైన విద్యే లక్ష్యం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, సౌకర్యవంతమైన వాతావరణంలో వసతి సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గిరిజన బాలికల విద్యాభివృద్ధికి వసతి గృహాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థినులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటే వారు చదువుపై ఏకాగ్రత పెంచుకొని విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో నూతన వసతి గృహం అందుబాటులోకి రావడం విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గంధం నరేందర్, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నారాయణ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ, ఏటూరునాగారం శ్రీమతి ఎ. ప్రవీణ, డిప్యూటీ ఈఈ, కొత్తగూడ డివిజన్ ఎ. దేవిశ్రీ, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణకు నవంబర్ 1న ఢిల్లీలో భారీ సభ

- ప్రజాస్వామ్య పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి: డా. మేడిపల్లి సత్యం

(జక్కుల శ్రీకాంత్ ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 25



కరీంనగర్: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించేందుకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ నాయకత్వంలో పోరాడుతామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించే సభకు తెలంగాణ నుంచి 15 వేల మందితో తరలివెళ్లనున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం 100 మంది హాజరుకావాలని చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. డా. మేడిపల్లి సత్యం, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐసీసీ పరిశీలకుడు ఎస్. శరత్, పీసీసీ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డా. మేడిపల్లి సత్యం: ఓటు హక్కు పరిరక్షణ ప్రజాస్వామ్య పోరాటం

ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఎన్నికల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియ ద్వారా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారని డా. మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అనుకూలంగా ఎన్నికల వ్యవస్థ పనిచేస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన ర్యాలీకి కొనసాగింపుగా నవంబర్ 1న భారీ ప్రదర్శన చేపడుతున్నట్లు తెలిపారు. ఇది కేవలం కాంగ్రెస్ కార్యక్రమం కాదని, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించిన పోరాటమని అన్నారు.

కూన శ్రీశైలం గౌడ్: ఓటర్ల జాబితాపై అనుమానాలు నివృత్తి చేయాలి

బీజేపీకి ఓటు వేయని వారి ఓట్లను తొలగించేందుకే ూ×= ప్రక్రియను తీసుకొచ్చారని కూన శ్రీశైలం గౌడ్ ఆరోపించారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం అన్ని పార్టీలు కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నవంబర్ 1న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో జరిగే నిరసన కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా నుంచి పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. కరీంనగర్ క్లస్టర్ ఇన్‌చార్జిగా వచ్చిన ఏఐసీసీ పరిశీలకుడు ఎస్. శరత్‌కు స్వాగతం పలికారు.

డా. కవ్వంపల్లి సత్యనారాయణ: ఓటు హక్కు అందరికీ సమానం

ఎన్నికల్లో గెలిచేందుకు ూ×= పేరుతో ఓటర్ల తొలగింపు ప్రక్రియ చేపడుతున్నారని డా. కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. డా. బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కులమతాలు, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు కల్పించారని గుర్తుచేశారు. కర్ణాటకలోని మహదేవపురా, మహారాష్ట్ర, బీహార్, పశ్చిమ బెంగాల్‌లలో ఓటర్ల జాబితాపై పలు ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోనూ ఇలాంటి పరిణామాలు చోటుచేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ఎన్నికల కమిషనర్ మార్పుతో పాటు కేంద్ర ప్రభుత్వ విధానాలపై కూడా పోరాడాలని పిలుపునిచ్చారు.

'ఓట్ బచావో.. దేశ్ బచావో' ఉద్యమం: ఏఐసీసీ పరిశీలకులు ఎస్ శరత్

'ఓట్ బచావో.. దేశ్ బచావో' నినాదంతో చేపడుతున్న ఉద్యమం ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించినదని ఏఐసీసీ పరిశీలకుడు ఎస్. శరత్ అన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకలోని మహదేవపురా, హర్యానా ప్రాంతాల్లో ఓటర్ల జాబితాలకు సంబంధించి రాహుల్ గాంధీ ఆధారాలతో ఆరోపణలు చేశారని తెలిపారు. మహారాష్ట్రలో కొత్త ఓటర్ల నమోదు, మహదేవపురాలో ఫారం-6 ద్వారా ఓట్ల నమోదు విషయంలో అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఈ అంశాలపై పలు వార్తా కథనాలు కూడా వచ్చాయని పేర్కొన్నారు. నవంబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ వీక్' నిర్వహించి బూత్ స్థాయిలో తొలగించిన, కొత్తగా చేర్చిన ఓట్లపై పరిశీలన చేపడతామని తెలిపారు. నవంబర్ 25, 26 తేదీల్లో 'ఢిల్లీ చలో' కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, వొడితెల ప్రణవ్, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని, పురుమల్ల శ్రీనివాస్, సిరాజు హుస్సేన్, ఉట్కూరు నరేందర్ రెడ్డి, ఎండీ తాజ్, కర్ర సత్తిప్రసన్న రెడ్డి, ఆరేపల్లి మోహన్, ఉప్పుల అంజనీ ప్రసాద్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, ముత్యం శంకర్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, అహమ్మద్ అలీ, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు. పలువురు మండల, పట్టణ, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు హాజరయ్యారు.

ఏడుపాయల్లో ఘనంగా అమ్మవారి పల్లకీ సేవ

ఆలయ ఈఓ మఠం వీరేశం

పాపన్నపేట/మెదక్, అక్టోబర్ 25 (ప్రజా తీర్పు ప్రతినిధి):



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ఏడుపాయల వనదుర్గామాత ఆలయ సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా ఆదివారం అమ్మవారి పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రంగురంగుల పూలతో అలంకరించి, విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి పల్లకీ సేవను వైభవంగా నిర్వహిస్తూ, ఏడుపాయల పురవీధుల్లో శోభాయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు "జై బోలో దుర్గామాతకు జై" అంటూ నినాదాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మఠం వీరేశం, సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పల్లె, సాయిబాబా, నరేష్, మహేష్, యాదగిరి, బలరాంతో పాటు ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి మాజీ చైర్మన్ సూరిబాబు కుటుంబానికి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరామర్శ

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబరు 25

బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు సోదరుడు చంద్రశేఖర్ ఇటీవల మృతి చెందడంతో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ సూరిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. బెల్లంపల్లిలోని సూరిబాబు నివాసానికి వెళ్లిన ఎంపీ, చంద్రశేఖర్ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ చంద్రశేఖర్ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు, వారి కుటుంబాలకు కష్టసుఖాల్లో అండగా నిలవడం తన బాధ్యత అని ఎంపీ తెలిపారు. కుటుంబ సభ్యులకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎం.ఏ. నయీమ్, రొడ్డ శ్యామ్, పోతారాజు శ్రీనివాస్‌తో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా మంథని పాత పెట్రోల్ బంకు.. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజా సంఘాల ఆగ్రహం

- మృతుడి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా.. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

మంథని, అక్టోబర్ 25 (ప్రజాతీర్పు)



మంథని పట్టణంలోని పాత పెట్రోల్ బంకు ప్రధాన కూడలి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అధిక లోడుతో వేగంగా వచ్చిన ఇసుక లారీ ఢీకొనడంతో మల్లెపల్లి గ్రామానికి చెందిన యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనాస్థలాన్ని ప్రజా సంఘాల నాయకులు పరిశీలించి, ప్రమాదానికి కారణమవుతున్న పరిస్థితులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, మంథని ప్రధాన రహదారిపై ఇసుక లారీలు అతివేగంగా, ఓవర్‌లోడ్‌తో యథేచ్ఛగా తిరుగుతున్నా మైనింగ్, ఆర్‌అండ్‌బీ, పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గతంలోను ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. పాత పెట్రోల్ బంకు ప్రధాన కూడలిలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తొలగించిన ట్రాఫిక్ సిగ్నళ్లను పనులు పూర్తయిన తర్వాత తిరిగి ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రహదారి మధ్యలోని స్తంభాలను తొలగించకుండా పనులు చేపట్టినా సంబంధిత కాంట్రాక్టర్‌పై ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాత పెట్రోల్ బంకు ప్రాంతంలో రహదారికి ఇరువైపులా అధికార, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వాహనదారులకు అడ్డుగా మారుతున్నాయని, ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. రోడ్డు మరమ్మతుల అనంతరం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక నిండు ప్రాణం బలైందని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న ఇసుక లారీలను నియంత్రించాలని, ప్రధాన కూడలిలో ట్రాఫిక్ సిగ్నళ్లను తిరిగి ఏర్పాటు చేయాలని, రహదారికి అడ్డుగా ఉన్న ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన యువకుడి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య పాల్గొన్నారు.



కమ్యూనిస్టు నాయకుడు దండు సమ్మయ్య ముదిరాజ్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన నాయకులు

నర్సంపేట రూరల్,అక్టోబర్ 25, ప్రజా తీర్పు ప్రతినిధి:

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం మాదన్నపేట గ్రామానికి చెందిన యంసిపిఐ సీనియర్ నాయకులు నర్సంపేట పులిబిడ్డ, అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ అనుచరుడు దండు సమ్మయ్య ముదిరాజ్ అనారోగ్యంతో మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, పి ఆర్ ముదిరాజ్ సేవాసమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్ లు సమ్మయ్య పార్థివదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పిఆర్ ముదిరాజ్ సేవా సమితి వ్యవస్థాపకులు పెసరు రాజన్న సహకారంతో దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్ లు సమ్మయ్య కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి బిడ్డల శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తూ పేద కుటుంబాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న పెసరు రాజన్న ముదిరాజ్ తో పాటు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్ లతో పాటు ఆ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు గొర్రె ప్రభాకర్, మాధన్నపేట కుల పెద్దమనుషులు దండు రామనర్సయ్య, జల్లి ఐలయ్య, దండు రవి, పోలేబోయిన ఆనంద్, దండు రమేష్, గిన్నె వెంకటయ్య, దండు రమేష్ బాబు, దండు తిరుపతి లతో పాటు కుటుంబ సభ్యులు, బందు మిత్రులు పాల్గొన్నారు.



శ్రీనివాసుల ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం

- ఘనంగా శ్రీనివాసుల మిత్రుల తృతీయ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల అక్టోబర్ 25 ప్రజా తీర్పు

శ్రీనివాసులంతా పరస్పర ఐకమత్యంతో ముందుకు సాగాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. "పేగు బంధం కాదు.. పేరు బంధం" అనే నినాదంతో శ్రీనివాసుల సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీనివాసుల మిత్రుల తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జి.ఎస్. గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సామాజిక సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని, నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు లేనిదే రాజ్యం లేదని, రైతుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా తొలుత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా శ్రీనివాసుల మిత్రబృందం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వుట్కూరి శ్రీనివాస్, కోరుట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పడిగెల శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయుడు బట్టు హరికృష్ణ, నిర్వాహకులు నీలి శ్రీనివాస్, బెజ్జంకి శ్రీనివాస్ రావు, బెజ్జారపు శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, ముదుల్కర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



నర్సంపేట నెహ్రూ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం..

బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి

బీఆర్ఎస్ కౌన్సిలర్ల డిమాండ్

నర్సంపేట అక్టోబర్ 25 ప్రజా తీర్పు,క్రైమ్ రిపోర్టర్ వెంకట్):

నర్సంపేట పట్టణంలోని అంగడి సెంటర్ ప్రధాన కూడలిలో నెహ్రూ విగ్రహం సమీపంలో ఈరోజు తెల్లవారుజామున సుమారు 4 నుంచి 5 గంటల మధ్య అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగినట్లు భావిస్తున్న ఈ ప్రమాదంలో రెండు దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ.80 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా. ప్రమాద విషయం తెలుసుకున్న నర్సంపేట పట్టణ బీఆర్ఎస్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు సంఘటనా స్థలాన్ని సందర్శించి బాధిత వ్యాపారులను పరామర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు 16 వార్డ్ కౌన్సిలర్ బానోత్ నవీన్ నాయక్, 9 వార్డ్ కౌన్సిలర్ కీర్తి దుశ్వంత్ రెడ్డి, 14 వార్డ్ కౌన్సిలర్ బుస శిరీష రాజు మాట్లాడుతూ.. గత నెల రోజులుగా నర్సంపేట పట్టణంలో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, విద్యుత్ కోతలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థపై సంబంధిత అధికారులు తగిన పర్యవేక్షణ చేపట్టాలని, ప్రస్తుత అగ్నిప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరి పి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అగ్నిప్రమాదంలో వ్యాపారులు భారీగా నష్టపోయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే బాధితులను పరామర్శించకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంటనే బాధిత వ్యాపారులను పరామర్శించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఈ ఘటనపై మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ వ్యవస్థలను తనిఖీ చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అగ్నిప్రమాద బాధితులకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని వ్యాపారుల భద్రతకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.



కృషికి తగిన గౌరవం... సేవానిరతికి గుర్తింపు

- అంబేద్కర్ నేషనల్ అవార్డుకు బోయిని బాబు ఎంపిక

హుస్నాబాద్ అక్టోబర్ 25 రవీందర్ ప్రజా తీర్పు

కృషికి తగిన గౌరవాన్ని... సేవా నిరతికి గుర్తింపును చిగురుమామిడి మండలం నవాబుపేట వాసి బోయిని బాబుకు బహుజన సాహిత్య అకాడమీ గుర్తింపును ఇచ్చింది. కాగా బహుజన సాహిత్య అకాడమీ ఢిల్లీలో ప్రదానం చేసే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు బోయిని బాబును ఎంపిక చేసామని ఆ సంస్థ అంతర్జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలోఎంపిక పత్రాన్ని బాబుకు అందజేశారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా చిరుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని బాబు గత రెండు దశాబ్దాలుగా బహుజన సమాజ్ పార్టీలో కొనసాగుతూ దళిత ప్రజా సంఘాలలో పనిచేస్తూ అంబేద్కర్ సిద్ధాంతాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నాడని అన్నారు.దళిత,బహుజన ప్రజల అభివృద్ధి కోసం,విద్యార్థుల భవిష్యత్తు కోసం పలు కార్యక్రమాలు చేపట్టాడని కొనియాడారు.వారి సేవానిరతిని గుర్తించి ఈ అవార్డుకి ఎంపిక చేశామన్నారు.ఈ ఏడాది నవంబర్ 15న ఢిల్లీలో జరిగే 20వ జాతీయ సదస్సు సందర్భంగా బాబుకు ఈ అవార్డును జాతీయ స్థాయిలో ప్రదానం చేస్తామని తెలిపారు.కాగా అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల బాబు హర్షం వ్యక్తం చేస్తూ,అవార్డు ఎంపికకి సహకరించిన బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కెర సంపత్ కుమార్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందని చెప్పారు.



ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

హుస్నాబాద్ అక్టోబర్ 25 రవీందర్ ప్రజా తీర్పు

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి లో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామ వాస్తవ్యులు, కాలేశ్వరం ప్రాజెక్టు సీఈ తాటిపల్లి శ్రీనివాసులు గుప్తా – పద్మ దంపతులు రూ. 1,00,116=00 విరాళం ఇచ్చారు. సొంత గ్రామానికి కొంత మేలు చేయాలనే సంకల్పంతో హనుమాన్ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం ను పరిశీలించిన అనంతరం విరాళం ట్రస్ట్ చైర్మన్ కు ఇవ్వడం విశేషం. కాగా ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామక మల్లినాదశాస్త్రి, తాటి పెళ్లి లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి పెండెల సదానందం, కార్యనిర్వాహన కన్వీనర్ కత్తుల రమేష్ యాదవ్, కంది శంకర్, కాసర్ల మహేందర్, దేశిని రాజయ్య సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం!


క్యూ2 ఆర్థిక ఫలితాలు, గల్ఫ్ వార్ కీలకం

దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. అంతకుముందు వారం ముగింపుతో పోల్చితే గత వారం బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,605.44 పాయింట్లు లేదా 2.15 శాతం పడిపోయి 73,123.83 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 546.15 పాయింట్లు లేదా 2.36 శాతం కోల్పోయి 22,600 దగ్గర స్థిరపడింది. విజృంభిస్తున్న ముడి చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలు పెద్ద ఎత్తున ట్రేడింగ్ను ప్రభావితం చేశాయి. ఈ వారం కూడా ఇందుకు ఆస్కారం ఉన్నది. అయినప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) ద్వితీయ త్రైమాసికానికి (క్యూ2 లేదా జూలై-సెప్టెంబర్)గాను వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు కీలకమని చెప్పవచ్చు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరితో మిడిల్ ఈస్ట్లో ఉద్రిక్తతలు మళ్లీ పెరుగుతున్నాయి. దీంతో ముడి చమురు ధరలు పరుగులు పెడుతున్నాయి. ఇది సహజంగానే భారతీయ మార్కెట్లపై ప్రభావం చూపుతున్నది. అలాగే కొంత విరామం తర్వాత ఫారెక్స్ మార్కెట్లో డాలర్తో పోల్చితే బలహీనపడుతున్న రూపాయి మారకం విలువ.. స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడికి దారితీస్తున్నది. ఇక ఎప్పట్లాగే విదేశీ మదుపర్ల పెట్టుబడులు, అంతర్జాతీయ మార్కెట్ల తీరుతెన్నులు, ఎల్ నినో సంబంధిత సమాచారం కూడా మార్కెట్ కదలికల్ని ప్రభావితం చేయొచ్చు. అయితే దేశీయ అతిపెద్ద ఐపీవోతో మార్కెట్లలోకి వస్తున్న జియో షేర్లు ఈ వారమే లిస్టింగ్ కానున్నాయి. ఈ అంశం మదుపర్లకు ఒకింత ఉత్సాహాన్నిచ్చే వీలున్నది. కాగా, ఈ వారం బ్యాంకింగ్, ఫైనాన్స్, ఐటీ, ఆయిల్, రియల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్లు సెల్లింగ్ ప్రెషర్ను ఎదుర్కోవచ్చని మెజారిటీ నిపుణుల అభిప్రాయం. ఇక అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 22,300 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,100 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 22,900-23,200 పాయింట్ల స్థాయికి వెళ్లవచ్చని కూడా మెజారిటీ ఎక్స్పర్ట్స్ చెప్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ కదం తొక్కాలి!

- ప్రజా వ్యతిరేక కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం

మేడిపల్లి, అక్టోబర్ 25 ప్రజాతీర్పు:



బోడుప్పల్ సర్కిల్: రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ అంతా కదం తొక్కాలని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి క్యామ మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం బోడుప్పల్, పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన క్యామ మల్లేశం పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని, ఓటరు నమోదు ప్రక్రియను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని కోరారు. ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించడంలో ఓటరు నమోదు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రాంతాల్లో మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమాలను అభినందించారు. అనంతరం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాలను సందర్శించి నాయకులను అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని క్యామ మల్లేశం ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై నిరుద్యోగ యువత, జెన్-జీ యువతలో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం: మంద సంజీవరెడ్డి

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి పరాజయం తప్పదని ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రతి డివిజన్‌లో ఓటరు నమోదు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని నాయకులకు సూచించారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేసి అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మాజీ మేయర్లు శ్యామల బుచ్చిరెడ్డి, జక్కా వెంకట్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, శ్రీధర్ గౌడ్, మీసాల కృష్ణ, బిఆర్ఎస్ నాయకుడు చిగురు రవికుమార్,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, కొల్తూరి మహేష్, కవిడే పోషయ్యతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కనెక్టివిటీ కల్పించాలి

- రాజ్యసభ సభ్యులు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారికి అఖిలపక్ష నాయకుల వినతి

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 25

ఈరోజు హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యులు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారిని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి గారితో పాటు సూర్యాపేట బుల్లెట్ ట్రైన్ సాధన కోసం కృషి చేస్తున్న అఖిలపక్ష నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కనెక్టివిటీ కల్పించే అంశంపై నాయకులు ప్రధానంగా చర్చించారు. సూర్యాపేట జిల్లా అభివృద్ధి, ఆధునిక రవాణా సౌకర్యాల విస్తరణ, ప్రజలకు వేగవంతమైన ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరాన్ని రాజ్యసభ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. సూర్యాపేట రాష్ట్రంలో భౌగోళికంగా, వాణిజ్యపరంగా ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని, ఇక్కడ బుల్లెట్ ట్రైన్ కనెక్టివిటీ ఏర్పడితే హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన నగరాలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. దీనివల్ల వ్యాపార, వాణిజ్య రంగాల అభివృద్ధికి ఊతం లభించడంతో పాటు పెట్టుబడులకు అవకాశాలు పెరిగి, యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించే అవకాశం ఉంటుందని వివరించారు. సూర్యాపేట ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉన్న ఈ అంశాన్ని సంబంధిత ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి, సాధన దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రాంతీయ అభివృద్ధికి, ప్రజల ప్రయాణ అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కనెక్టివిటీ సాధించే లక్ష్యంతో అఖిలపక్ష నాయకులు ఐక్యంగా తమ గళాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీ వెంకన్న నాయక్, పెద్దిరెడ్డి రాజా, ధర్మార్జున్ రెడ్డి,జేపీసీ కన్వీనర్ ప్రొఫెసర్ జనకిరామ్ రెమిరెడ్డి, తండు శ్రీనివాస్, రమణాచారి, చల్లమల్ల నర్సింహ, దేవిడ్ కుమార్, బూర వెంకటేశ్వర్లు, వనితక్క, భూపతి రాములు, నేరెళ్ల మధుగౌడ్, అనంతుల మధు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు అండగా పీఎం రహత్..

రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స..

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు తక్షణ వైద్యం అందించడం కీలకం. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స ఆలస్యం కాకుండా అర్హులైన వారికి నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు ఉద్దేశించిన పీఎం రహత్ (పీఎం రహత్) పథకంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సూచించారు.

ఈ పథకం నిబంధనలకు లోబడి రోడ్డు ప్రమాద బాధితులు గరిష్ఠంగా రూ. 1.5 లక్షల వరకు, ఏడు రోజుల పాటు నగదు రహిత చికిత్స పొందే అవకాశం ఉందని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ప్రమాద సమయంలో బాధితులకు సత్వర వైద్య సహాయం అందేలా ప్రజలు చొరవ చూపాలని సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో ఈ పథకం కోసం 63 ఆసుపత్రులను గుర్తించినట్లు పోలీస్ శాఖ తెలిపింది. ప్రమాదం జరిగినప్పుడు బాధితులను సురక్షితంగా, సాధ్యమైనంత త్వరగా సమీపంలోని సంబంధిత ఆసుపత్రికి చేర్చేందుకు సహకరించాలని కోరింది. అత్యవసర సహాయం కోసం 112కు ఫోన్ చేయాలి. క్షతగాత్రులకు త్వరగా వైద్యం అందేలా సహకరించాలి. పథకం అర్హతలు, చికిత్సకు సంబంధించిన వివరాల కోసం ఎంప్యానెల్డ్ ఆసుపత్రి సిబ్బందిని సంప్రదించాలి. బాధితులకు సహాయం చేసే వారితో పాటు పోలీసు, వైద్య సిబ్బంది సమన్వయంతో వ్యవహరించాలి. ప్రమాద బాధితులకు తొలి దశలో అందే వైద్య సహాయం ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల పథకం గురించి ప్రజలకు అవగాహన ఉండాలని, అర్హులైన బాధితులకు ప్రయోజనాలు అందేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

కొటక్ మహీంద్రా లాభం 5,645 కోట్లు

కొటక్ మహీంద్రా బ్యాంక్ ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ. 5,645 కోట్ల నికర లాభాన్ని గడించింది. కిందటేడాది ఇదే నమోదైన రూ. 4,468 కోట్ల లాభంతో పోలిస్తే 26 శాతం వృద్ధిని కనబరిచింది. గడిచిన త్రైమాసికంలో విదేశీ కరెన్సీ నాన్-రెసిడెంట్ బ్యాంక్ డిపాజిట్లతో రూ. 55,344 కోట్ల నిధులను సమీకరించింది.

ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ ది అనవసర రాద్ధాంతం

- మరణించిన వారి, నకిలీ ఓట్లు తొలగించవద్దా?
- బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 25)



కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్, అనవసర రాద్ధాంతం చేస్తూ గందరగోళం సృష్టించి పనికిమాలిన రాజకీయం చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిర్వహించిన టిఫిన్ బైటక్ , ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమానికి సాయిని మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కాంగ్రెస్ తన రాజకీయ ప్రయోజనాల కోసం భారత ఎన్నికల సంఘం, బీజేపీ మోదీ ప్రభుత్వం పై చేస్తున్న అసత్య ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఓటర్ల జాబితాను పూర్తి పారదర్శకంగా, జవాబుదారీతనంతో నకిలీ ఓట్లు తొలగించి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే 'ఎస్ఐఆర్' ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ పై అనవసర రాద్ధాంతం చేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్, సిజెపి వైఖరి పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నకిలీ ఓట్లు, మరణించిన వారి ఓట్లు తొలగించవద్దని ఆయన ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఇదేమి ప్రథమం కాదని, భారత ఎన్నికల సంఘం గతంలో 1952 నుండి 8 పర్యాయలు 2004 లు ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియను నిర్వహించిందని గుర్తు చేశారు. సుదీర్ఘ విరామం తరువాత 2025 నుండి దేశవ్యాప్తంగా వివిధ దశల్లో ఈ సర్వేను నిర్వహిస్తుందన్నారు. అయితే ప్రతిపక్ష పార్టీలు ఓటర్లలో గందరగోళం సృష్టించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని బలపేతం చేసేందుకు స్పష్టమైన ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు చేపట్టిన ఈ ప్రక్రియను రాజకీయం చేయడం సరికాదన్నారు. బీజేపీ ఓట్ చోరీ చేస్తుందని మాట్లాడుతున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఓట్ చోరీతోనే గెలిచిందా? 50 ఏళ్లు దేశాన్ని పాలించిందా..? అనే విషయాన్ని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను గందరగోళానికి గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే ఏకైక ఎజెండాతో కాంగ్రెస్ దేశ వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేస్తుందని ఆయన ఆరోపించారు.పూర్తి పారదర్శకతతో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలంతా గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలోఢిల్లీ కేంద్రంగా ఆందోళనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, సిజెపిలు ఈ విషయంలో చేస్తున్న తప్పులను, ప్రచారాలను, వైఖరిని విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ అవలంబిస్తున్న వైఖరి ఎండగడుతూ నవంబర్ 3న కరీంనగర్లో భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున యువతను భాగస్వామ్యం చేయడం జరుగుతుందని , ర్యాలీని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు తగిన కృషి చేయాలని పిలుపునిచ్చారు. 3న కరీంనగర్లో జరిగే ర్యాలీకి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ కేంద్ర మంత్రివర్యులు స్మృతి ఇరానీ హాజరవుతారని తెలిపారు. టిఫిన్ బైటక్ సమావేశం అనంతరం ప్రధాని మోదీ మన్ కీ బాత్ ను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సాయిని మల్లేశం వీక్షించారు.

సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధి

- లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 25



తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు కెప్టెన్.ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గార్ల సహకారంతో నియోజకవర్గంలోని ఆరోగ్య సమస్యలతో, ఆపదలో ఉన్న 45 మంది పేద కుటుంబాల లబ్ధిదారులకు చెక్కులు వాటి విలువ రూ. 29 లక్షల 90 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సాయం అందజేత సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఏఐసీసీ సభ్యులు లిరాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ గారు, వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ గారు, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య గారు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది గారు అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రెడ్ హౌస్) లో రూ. 29.00 లక్షల 90 వేల విలువైన 45 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఇప్పటివరకు సూర్యాపేట నియోజకవర్గంలో మా ద్వారా 484 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వాటి విలువ 2,15,05,400/- రూపాయలను, (లెటర్ ఆఫ్ క్రెడిట్) 48,10,000/- రూపాయలు మొత్తంగా 2 కోట్ల 63 లక్షల 15 వేల రూపాయలను సహాయ నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వందలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి గారికి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, ఛివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, ఆత్మకూర్ (ఎస్) మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు రామచంద్ర రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టు నాయకుడు దండు సమ్మయ్య ముదిరాజ్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన నాయకులు

నర్సంపేట అక్టోబర్ 25 ప్రజాతీర్పు ప్రతినిధి కృష్ణ

పూల మాలలు వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్ , సింగారపు రామకృష్ణ ముదిరాజ్, వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం మాదన్నపేట గ్రామానికి చెందిన యంసిపిఐ సీనియర్ నాయకులు నర్సంపేట పులిబిడ్డ, అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ అనుచరుడు దండు సమ్మయ్య ముదిరాజ్ అనారోగ్యంతో మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, పి ఆర్ ముదిరాజ్ సేవాసమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్ లు సమ్మయ్య పార్థివదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పిఆర్ ముదిరాజ్ సేవా సమితి వ్యవస్థాపకులు పెసరు రాజన్న సహకారంతో దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్ లు సమ్మయ్య కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి బిడ్డల శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తూ పేద కుటుంబాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న పెసరు రాజన్న ముదిరాజ్ తో పాటు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్ లతో పాటు ఆ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు గొర్రె ప్రభాకర్, మాధన్నపేట కుల పెద్దమనుషులు దండు రామనర్సయ్య, జల్లి ఐలయ్య, దండు రవి, పోలేబోయిన ఆనంద్, దండు రమేష్, గిన్నె వెంకటయ్య, దండు రమేష్ బాబు, దండు తిరుపతి లతో పాటు కుటుంబ సభ్యులు, బందు మిత్రులు పాల్గొన్నారు.



తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

నర్సంపేట అక్టోబర్ 25 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ

గౌడ హాస్టల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ విగ్రహ కమిటీ అనంతుల రమేష్ గౌడ్, జూలూరు రంజిత్ గౌడ్, మార్క రవి గౌడ్, సొల్తీ కిరణ్ గౌడ్, మాచర్ల శరత్ గౌడ్ ల ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ ఓ బీ సీ సెల్ జాతీయ కన్వీనర్ కత్తి వెంకటస్వామి గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను, బహుజనుల ఆత్మగౌరవం కోసం ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, సమాజ అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పులి శ్రీనివాస్ గౌడ్, తాళ్ల పెళ్లి జనార్దన్ గౌడ్, పులి మోహన్ గౌడ్, బొనగాని యాదగిరి గౌడ్, బైరి రవికృష్ణ గౌడ్, తీగల జీవన్ గౌడ్,పోశాల స్వామి గౌడ్, యుగేందర్ గౌడ్, హరీష్ గౌడ్, మార్క విజయ్ గౌడ్, నాగపూరి సంజయ్ గౌడ్,బండారి జనార్దన్ గౌడ్,సోల్తి సారయ్య గౌడ్, మాచర్ల రమేష్ గౌడ్,పట్టాపురం ఏకాంతం గౌడ్,,గోపగాని వెంకట్ గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, గోడిశాల సదానందం గౌడ్,టి వి. రాజు గౌడ్,మద్దెల సాంబయ్య గౌడ్, వల్లాల సదా నందం గౌడ్, బొమ్మగాని శ్యామ్ గౌడ్, పంజాల వెంకట్ గౌడ్, మడూరి సోమన్న గౌడ్, సదా శివం గౌడ్,ప్రజాప్రతినిధులు, యువకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ గుండెచప్పుడు.. అమరవీరుల స్థూపం

- తరాలు మారిన చెరగని త్యాగానికి నేటితో 36 ఏళ్లు పూర్తి

హుస్నాబాద్ అక్టోబర్ 25 రవీందర్ ప్రజా తీర్పు



హుస్నాబాద్ నడి బొడ్డున అప్పటి పీపుల్స్ వార్ ఇప్పటి సిపిఐ మావోయిస్టు పార్టీ సాయుధ నక్సలైట్లు నేతృత్వంలో నిర్మించిన అమరుల స్థూపానికి అక్టోబర్ 25 తో 36 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ ప్రాంత ప్రజలకు చెరిగిపోని రోజు, మావోయిస్టు పార్టీ చరిత్రపుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించతగ్గ రోజు. హుస్నాబాద్ ఎర్రజెండాలతో ఎరుపెక్కిన రోజున వేలాది గొంతులు దిక్కులు పిక్క టిల్లేలా గర్జిస్తూ అమరులకు జోహార్లు అర్పించిన రోజు. సమసమాజ స్థాపన ధ్యేయంగా పెత్తందారి భూస్వామ్య కబంధహస్తాల నుండి పీడిత ప్రజల విముక్తికోసం నమ్మిన సిద్ధాంతం బాట కడదాక నడిచి అమరులు రక్తం ధారపోసిన అమరవీరులను స్మరించుకుంటూ స్మారకార్థం నిర్మించుకున్న అమరవీరుల స్థూపం ఆవిష్కరించుకున్న రోజు. ఇప్పటికీ ఇక్కడి ప్రజల గుండెల్లో కదలాడుతూనే ఉంది. 1990 సంవత్సరం అక్టోబరు 25 చైనా దేశంలోని తియాన్మెన్స్క్వేర్ స్థూపం తర్వాత అతి పెద్దదైన హుస్నాబాద్ అమరవీరుల స్థూపం ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్దదిగా ఖ్యాతిని గడించింది. 88 అడుగుల ఎత్తులో అమరుల స్థూపం.పీపుల్స్ వార్ ఉద్యమానికి ఆటుపోట్లుగా సాక్షిగా నిలుస్తుందని భావించిన అప్పటి నక్సలైట్లు అమరుల స్థూపాన్ని నిర్మించారు.కానీ అది శత్రువు కంటిలో నలుసుగా మారి పదేళ్ల కాలంలోనే స్థూపం నేలమట్టమైంది.ఇప్పటికీ ఇక్కడి ప్రజల గుండెల్లో కదలాడుతూనే ఉంది. కూలిన శిధిలాల మధ్యకు వెళ్లిన ప్రజలకు తెలియని ఒక భావోద్వేగం గౌరవంతో కూడిన భయం చెట్టంత కొడుకుని పోగొట్టుకున్న ఆందోళన గోచరిస్తుంది. 1989 నుంచి ఏడాదిపాటు అప్పటి పీపుల్స్ వార్ ప్రతినిధులు, సానుభూతిపరులు మిలిటెంట్లు, రైతులు, కూలీలు గ్రామాల్లో తిరుగుతూ పైసా పైసాను పోగుచేసి 1972 నుండి 89 మధ్యకాలంలో రాజ్యం జరిపిన కాల్పుల్లో అమరులైన 88 మంది పీపుల్స్ వార్ అమరవీరుల స్మారకస్థూపం హుస్నాబాద్ పట్టణంలోని అక్కన్నపేట రహదారిలో ఎత్తైన ప్రదేశంలో 88 అడుగుల ఎత్తులో నిర్మించారు. అప్పటి పీపుల్స్ వార్ జిల్లా కార్యదర్శి సందని రాజమౌళి అలియాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో అమరుల స్థూపం నిర్మాణం జరిగింది. ఇందుకు రూ.12 లక్షలతో రాజస్థాన్ రాష్ట్రం నుంచి నల్లటి గ్రానైల్ రాయిని తెప్పించి స్థూపానికి అమర్చారు. దీనిపై 110కిలోల బరువు కల భారీ ఆకారంతో సుత్తి కొడవలిని చేయించి పైన అమర్చారు. నల్లటి స్థూపం పైన ఎర్రటి సుత్తికొడవలి ఎంతో ఆకర్షణగా చూపరులను కట్టిపడేసే విధంగా తీర్చిదిద్దారు. 1990 అక్టోబర్ 25న ప్రజా నౌక గర్ధర్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా విప్లవకవి వరవరరావు, పౌర హక్కుల నేత బాలగోపాల్ విచ్చేసి ప్రారంభించారు. అయితే అమరులైన రాములు తండ్రి పులి మల్లయ్య గౌడ్ చేతులమీదుగా ఈ స్థూపాన్ని ఆవిష్కరించడం విశేషం. 1989 నుండి ఏడాదిపాటు ఈ ప్రదేశం విప్లవ నినాదాలతో, గీతాలతో మారుమోగిపోయింది. పనితోనే పాట పాడుతూ సామూహిక భోజనాలు చేస్తూ ప్రజాకోర్టులతో ఈ ప్రాంతం ఎంతో సందడిగా మారింది. స్థూపం నిర్మాణ సమయంలో పందిల్ల గ్రామానికి చెందిన బొమ్మగాని నారాయణ ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. 88 అమరుల పేర్లను స్థూపం అడుగు భాగంలో చెక్కించారు. అప్పటి ప్రభుత్వం ఎన్ని అడ్డంకుల సృష్టించినా వెరవకుండా స్థూపం నిర్మాణం కొనసాగించి పూర్తి చేశారు.ఆవిష్కరణ సమయానికి అడ్డంకులు లేకుండా అధికారులు.హుస్నాబాద్ పీపుల్స్ వార్ నిర్మించిన అమరవీరుల స్థూపం ఆవిష్కరణకు ప్రభుత్వం అభ్యంతరం తెలపడంతో ఆ సమయంలో హుస్నాబాద్ లో విధుల్లో ఉన్న సభ్యులు బొప్పరాజు అక్కిశ్రీకాంతారావు ఇంటిని నక్సలైట్లు 2000 సంవత్సరంలో పేల్చివేయడంతో పోలీసులు గ్రైనైగర్స్ పేరిట డిటోనేటర్లు అమర్చి పూర్తిగా స్థూపాన్ని నేలమట్టం చేసారు. భౌతికంగా స్థూపం నేలమట్టమైనా భావితరాలకు ఈ శిథిలాలు అమరులైన పోరాట వీరుల త్యాగాలకు సాక్షిభూతంగా నిలుస్తూ జ్ఞాపకం చేస్తూనే ఉంటుంది.



ఉచిత మెగా వైద్య శిబిరం

మంథని, అక్టోబర్ 25 (ప్రజాతీర్పు)

మంథని మండలంలోని గుంజపడుగు గ్రామంలో సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్ రెనే హాస్పిటల్ సింగరేణి ఏరియా హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఇందులో బీపీ, షుగర్, ఈసిజి, 2డి ఎకో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మమ్మల్ని భారీ మెజారిటీ తో గెలిపించిన గ్రామ ప్రజలకు ఉపయోగకరంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెనే సింగరేణి కార్డియాకేర్ ఆర్ జి 1 గోదావరిఖని సారంగపాణి కార్డియాలజిస్ట్, క్రిటికల్ కేర్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రితేష్, సెంటర్ హెడ్ రామ కృష్ణ మరియు స్టాఫ్ నర్సులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తిమ్మాయిపల్లికి చెందిన చల్లారం లక్ష్మి మృతి

నివాళులు అర్పించిన ఎంపీ రఘునందన్ రావు

సిద్దిపేట జిల్లా అక్టోబర్ 25 ప్రజా తీర్పు,

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చల్లారం కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డిల మాతృమూర్తి చల్లారం లక్ష్మి (82) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు తిమ్మాయిపల్లిలోని ఆమె నివాసానికి చేరుకుని, లక్ష్మి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మనోధైర్యంతో ఉండాలని భరోసా ఇచ్చారు. అనంతరం లక్ష్మి అంతిమయాత్రలో, అంత్యక్రియల్లో పాల్గొని ఆమెకు తుది నివాళులర్పించారు. చల్లారం కృష్ణారెడ్డి ఎంపీ రఘునందన్ రావుకు సహాధ్యాయి కావడంతో, ఆయన కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తుంగ కనకయ్య, చౌడుచర్ల వెంకట్రాంరెడ్డి, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని లక్ష్మికి నివాళులర్పించారు.

ఇందిరమ్మ ఇళ్లపై రగడ

- లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించలేదని గ్రామస్తుల నిరసన

హుస్నాబాద్ అక్టోబర్ 25 రవీందర్ ప్రజా తీర్పు



ఎలాంటి గూడు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, అందుకు అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి గ్రామాల్లో అర్హులను గుర్తించి వారికే ఇవ్వాలని ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పిన విషయం విధితమే. కానీ దీనికి భిన్నంగా అక్కన్నపేట మండలం కన్నారం గ్రామంలో రెండవ విడతలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగలేదని గ్రామంలోని యువకులు నిరసన చేపట్టారు. కాగా వాట్సప్ గ్రూపులో 8 మంది పేర్లతో కూడిన జాబితాను పెట్టడంతో దీనిపై యువకులు మండిపడ్డారు. ఎనిమిది మంది పేర్లు అధికారికంగా ప్రకటించారా లేక ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ప్రకటించిందా అన్నదానిపై స్పష్టత నివ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలాగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని కోరుతున్నారు. కన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో జరిగిన లబ్ధిదారుల ఎంపిక సంబంధిత అధికారులకు కూడా సమాచారం లేకుండా అర్హులను ఎలా ఎంపిక చేస్తారని గ్రామస్తులు డప్పు నాగరాజు ప్రశ్నించారు? ఈ విధానం సరికాదని డబ్బులు చేతులు మారినట్టు బహిరంగంగా ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణకు ఆదేశించాలని, పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగేలాగా చేయాలని డిమాండ్ చేశారు.

శతక ధమాకా..

హర్మన్, దీప్తి సెంచరీలు



చిన్న జట్టు జింబాబ్వేను భారత అమ్మాయిలు మరోసారి కుమ్మేశారు. మాజీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (121 బంతుల్లో 15 ఫోర్లతో 126), ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (86 బంతుల్లో 15 ఫోర్లతో 106 నాటౌట్) సెంచరీల మోతకు స్పిన్నర్ వైష్ణవి శర్మ (4/39) బంతితో మ్యాజిక్ చేయడంతో ఆదివారం జరిగిన రెండో వన్డేలో భారత్ 121 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. మరో మ్యాచ్ మిగిలుండగానే మూడు వన్డేల సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. ఓపెనర్ ప్రతికా రావల్ (67) కూడా మెరవడంతో తొలుత భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 328/6 భారీ స్కోరు సాధించింది. ఛేదనలో జింబాబ్వే 48.5 ఓవర్లలో 207 రన్స్‌కే కుప్పకూలింది. ఓపెనర్ ముపచిక్వా (49), ముగెరి తిరిపనో (46) కాస్త పోరాడారు. దీప్తి శర్మ (3/35) మూడు వికెట్లు తీసింది. హర్మన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. మూడో, చివరి వన్డే బుధవారం జరుగుతుంది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020